## ముగిసిన ఏపీ క్యాబినెట్ సమావేశం...

సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశం ముగిసింది. పలు రంగాల్లో ప్రభుత్వ విధానాలకు ఈ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఏపీ మారిటైమ్ పాలసీ, టెక్స్ టైల్స్ గార్మెంట్ పాలసీ, ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ (4.0)లకు రాష్ట్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. అంతేకాదు... పులివెందుల, ఉద్దానం, డోన్ తాగునీటి ప్రాజెక్టులను క్యాబినెట్ ఆమోదించింది.

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

## గూగుల్ మ్యాప్ ను ఫాలో అయ్యి...

మనం ఏదైనా కొత్త ప్రదేశానికి వెళుతున్నప్పుడు గూగుల్ మ్యాప్స్ ను ఫాలో అవుతుంటాం. చాలావరకు గూగుల్ మ్యాప్స్ యాప్ ఉపయోగకరంగానే ఉంటుంది. అయితే, ఉత్తరప్రదేశ్ లో గూగుల్ మ్యాప్స్ ను ఫాలో అవ్వాలన్న ఓ వ్యక్తి నిర్ణయం వికటించింది. గూగుల్ మ్యాప్స్ ను ఫాలో అవుతూ వెళ్లిన కారు... నేరుగా ఓ కాలువలో పడిపోయింది.

సూర్యాపేట | బుధవారం | 04-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 300 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## హైడ్రాకు భారీగా నిధులు
## విడుదల చేసిన ప్రభుత్వం

- రూ.50 కోట్ల నిధులు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ
- కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలు కోసం నిధుల విడుదల

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) వాహనాలను కొనుగోలు చేసేందుకు హైడ్రాకు తెలంగాణ ప్రభుత్వం నిధులు ఇచ్చింది. ఈ మేరకు హైడ్రాకు రూ.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను విడుదల చేస్తూ తెలంగాణ పురపాలక శాఖ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది.

### అల్మాస్‌గూడలో హైడ్రా కూల్చివేతలు...

**హైదరాబాద్‌లోని మహేశ్వరం నియోజకవర్గంలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పోరేషన్‌లోని అల్మాస్‌గూడ గ్రామంలో శ్రీవెంకటేశ్వర కాలనీలోని పార్క్ స్థలంలో ఏర్పాటు చేసిన రెడిమేడ్ కంటైనర్‌ను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ తిరుమలేశ్ ఆధ్వర్యంలో జేసీబీతో తొలగించారు.**

## హైదరాబాద్‌ను టోక్యో, న్యూయార్క్ నగరాలతో ...
# పోటీ పడేలా చేస్తాం

- హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం
- ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ - నిర్మిస్తున్నామని వెల్లడి
- కాంగ్రెస్ వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారం 29 శాతం పెరిగిందన్న సీఎం

**హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం)లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని, టోక్యో, న్యూయార్క్ నగరాలతో పోటీ పడేలా చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రూ.7 వేల కోట్లతో నగరంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, ఫ్లైఓవర్లు, నాలాలఅభివృద్ధికిచర్యలుతీసుకుంటున్నామన్నారు.ప్రజాపాలన కోసం తెలంగాణ ప్రజలు ఏడాది క్రితం తీర్పునిచ్చారని, తాము ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. మెట్రో రైలును హైదరాబాద్ తీసుకు వచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు.** రూ.35 వేల కోట్లతో 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను నిర్మించబోతున్నామన్నారు.మాజీ సీఎం కేసీఆర్ అబద్ధాలతో పదేళ్లు గడిపేశారని ఆరోపించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ జాం తదితర సమస్యలతో నివసించడానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. అందుకే హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రియల్ ఎస్టేట్ వ్యాపారం 29 శాతం పెరిగిందన్నారు. హైడ్రా కేవలం అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చుతోందని స్పష్టం చేశారు. మూసీ పునరుజ్జీవం ముందుకు వెళ్లకుండా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు, హైదరాబాద్‌కు నిధులు తీసుకురావాలని సవాల్ చేశారు.మెట్రోకు రూ.35 వేల కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు ఖర్చవుతాయని, కేంద్రం నుంచి కిషన్ రెడ్డి ఎంత మేరకు నిధులు తీసుకువస్తారో చెప్పాలన్నారు. ప్రధాని మోదీ గుజరాత్‌కు నిధులు తీసుకెళుతుంటే కిషన్ రెడ్డి చూస్తూ ఉన్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందని బీఆర్ఎస్ ఆందోళన చెందుతోందని విమర్శించారు.





## ఆ నీటిలో మాకు...
## అధిక వాటాను ఇవ్వాలి

- గోదావరి-కావేరీ అనుసంధానంతో తరలించే 148 టీఎంసీల్లో సగం ఇవ్వాలన్న తెలంగాణ
- 42 టీఎంసీలకు మించి ఇవ్వలేమన్న కేంద్ర జలశక్తి శాఖ
- నీటి పంపిణీకి సంబంధించి కుదరని ఏకాభిప్రాయం

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) గోదావరి-కావేరీ నదుల అనుసంధానంతో తెలంగాణ అధిక భూభాగాన్ని కోల్పోతోందని, కాబట్టి తమకు నీటి వాటాలో ఎక్కువ ఇవ్వాలని తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. జాతీయ జల అభివృద్ధి సంస్థ 74వ పాలకమండలి సమావేశం కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ అధ్యక్షతన ఈరోజు జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, ఇంజినీర్లు వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ నుంచి చేపడుతున్నందున అధిక వాటా ఇవ్వాలన్నారు. గోదావరి-కావేరీ అనుసంధానంతో తరలించే 148 టీఎంసీల్లో సగం వాటా ఇవ్వాలన్నారు. అయితే ఇలా మళ్లించే నీటిలో 42 టీఎంసీలకు మించి నీటిని తెలంగాణకు ఇవ్వలేమని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. నీటి వాటా పంపిణీకి సంబంధించి రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ నెలాఖరున మరోసారి సమావేశం నిర్వహించాలని కేంద్ర జలవరుల శాఖ భావిస్తోంది.

## ర్యాంకుల పేరిట కాలేజీలు
# ఒత్తిడికి గురి చేయవద్దు

- అత్యవసరమైతే నా నెంబర్‌కు ఫోన్ చేయండి
- విద్యార్థుల కోసం ఫోన్ నెంబర్ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి
- విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని విజ్ఞప్తి
- అవసరమైతే తన ఆఫీసు నెంబర్ 86880 07954కు ఫోన్ చేయాలని సూచన



హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) అత్యవసరమైతే విద్యార్థులు తనను సంప్రదించవచ్చని... ఆత్మహత్య చేసుకోవద్దని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇంటర్ కాలేజీల్లో విద్యార్థుల మరణాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... పది రోజుల్లో ముగ్గురు విద్యార్థుల ఆత్మహత్య బాధాకరమన్నారు.కాలేజీ యాజమాన్యం ర్యాంకుల పేరిట ఒత్తిడికి గురి చేసే విధానాలు విడనాడాలని సూచించారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అత్యవసరమైతే తన ఆఫీసు ఫోన్ నెంబర్ 86880 07954కు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. అంతేకాదు, minister.rand-bc@gmail.com ఈ-మెయిల్ ఐడీ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు.



## సీఎం రేవంత్ ను
## కలిసిన తలసాని..

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం) తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిత్యం విమర్శలు గుప్పిస్తోంది.. బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర పదజాలంతో విరుచుకుపడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా జనాలతో కలిసి ఆ పార్టీ నేతలు ఆందోళనలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి తలసాని భేటీ అయ్యారు. తన సోదరుడి కుమార్తె వివాహానికి రావాలంటూ రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. పెళ్లి పత్రిక అందించి, చిరునవ్వులతో చేతులు కలిపారు. దీనికి సంబంధించిన ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్
## సంజయ్ పై సస్పెన్షన్ వేటు

డిసెంబర్4,(నిజం చెపుతాం) గత ప్రభుత్వ హయాంలో సీఐడీని రాజకీయ కక్ష సాధింపుల కోసం వాడుకున్నట్టు ఆరోపణలు రావడం తెలిసిందే. ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించారు. ఇప్పుడాయనపై సస్పెన్షన్ వేటు పడింది. అయితే, అవినీతి చర్యల కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సంజయ్ ఇంతకుముదు ఫైర్ డిపార్ట్‌మెంట్ డీజీగా పనిచేశారు. ఆ సమయంలో రూ.1 కోటి మేర దుర్వినియోగం జరిగిందన్న విషయాన్ని విజిలెన్స్ శాఖ నిర్ధారించింది. పనులు పెద్దగా జరగకుండానే భారీ మొత్తంలో చెల్లింపులు చేసినట్టు గుర్తించింది. సౌత్రిక టెక్నాలజీస్ అండ్ ఇన్ ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో కలిసి సంజయ్... ఈ మేరకు దుర్వినియోగానికి పాల్పడినట్టు వెల్లడైంది.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు
# మధ్యాహ్న భోజనం...

మధ్యాహ్న భోజనం పథకం వల్ల డ్రాపౌట్స్ తగ్గుతాయని వెల్లడి

మంత్రి నారా లోకేశ్

అమరావతి,డిసెంబర్3,(నిజం చెపుతాం) రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో హాజరు శాతం, విద్యాప్రమాణాల మెరుగుదల కోసం మంత్రి నారా లోకేశ్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ... పదో తరగతి పూర్తిచేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు. ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం కల్పించడం ద్వారా డ్రాపౌట్స్ ను కొంతమేర తగ్గించే అవకాశం ఉందని చెప్పారు.





## హరీశ్ రావుపై పంజాగుట్ట
## పీఎస్ లో కేసు నమోదు

హరీశ్ పై చక్రధర్ అనే వ్యక్తి ఫిర్యాదు

హైదరాబాద్,డిసెంబర్4,(నిజం చెపుతాం)మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై కేసు నమోదయింది. పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్ అనే వ్యక్తి ఫిర్యాదుతో కేసు నమోదయింది. తన ఫోన్ ట్యాపింగ్ చేశారని, అక్రమ కేసులు పెట్టి వేధించారని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. దీంతో, ఆయనపై సెక్షన్లు 120(బీ), 386, 409, 506, రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. హరీశ్ తో పాటు అప్పటి టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదయింది.

## అయ్యప్ప స్వామి దివ్య మహా పడిపూజ కార్యక్రమానికి భక్తులు తరలి రావాలి



భాస్కరుని రఘునాథ రాజు గురుస్వామి

మోటకొండూరు: డిసెంబర్ 03(నిజం చెపుతాం)

హర హర పుత్ర అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ ఈ నెల 4న అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మోటకొండూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు,పూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని అయ్యప్ప సేవా సమితి గురు స్వామి భాస్కరుని రఘునాథ రాజు తెలిపారు. పూజ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,మాజీ ఎమ్మెల్యే,గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,వై.ఎస్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ యెల్లంల సంజీవరెడ్డి, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్,మోటకొండూరు మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, శ్రీ లోగిల్లు సి.ఈ.ఓ వంటేరు సురేష్ రెడ్డి,సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్ తదితరులు హాజరు అవుతున్నారు అని తెలిపారు.అయ్యప్ప స్వామి నూతన విగ్రహం, ఊరేగింపు,ఎదుర్కోలు, పంబా అరట్టు సాయంత్రం అయ్యప్ప స్వామి మహా దివ్య పడిపూజ కార్యక్రమానికి అయ్యప్పస్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడలకు ఎంపికైన ఆలేరు విద్యార్థి పార్థసారథి




ఆలేరు డిసెంబర్ 3 (నిజం చెపుతాం)

68వ ఎస్.జి.ఎఫ్.ఐ అండర్ బాలుర 14 రాష్ట్ర పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు చెందిన శనిగరం పార్థసారథి పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు.జనవరి 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లో జరుగు అఖిల భారత పాఠశాలల సమైక్య క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొననున్నారు.పార్థసారథిని మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ పార్థసారథికి మంచి భవిష్యత్తు ఉందని మంచిగా చదివి అంతర్జాతీయ క్రీడాకారుడుగా ఎదగాలని కోరారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం అపాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్యను అభినందించారు.

## టీజేయు బీబీనగర్ మండల అధ్యక్షునిగా మహేష్ ముదిరాజ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 02(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ బీబీనగర్ మండల అధ్యక్షులుగా రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జరిగిన మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ కాజా ఫజియోద్దీన్,పాల్గొని వారికి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతన మండల కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారిలో ఉపాధ్యక్షులుగా బక్కన్న నరసింహ,ప్రధాన కార్యదర్శిగా మంచాల అనిల్ కుమార్,సహాయ కార్యదర్శిగా సంకురి మహిపాల్,కోశాధికారిగా మూర్తి గళ్ళ శివకృష్ణ,కార్య వర్గ సభ్యులుగాకొంతం కొండల్ రెడ్డి తదితరులు ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల గారడి



ఆరు అబద్ధాలు, 66 మోసాలు

ఆలేరు డిసెంబర్ 3 (నిజం చెపుతాం)

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆలేరులో బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 6 గ్యారంటీలు 66 మోసాలతో పాలన కొనసాగిస్తుందని, వృద్ధులకు 4000 పింఛన్ ఇవ్వకుండా రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వకుండా మహాలక్ష్మి పథకం కింద 2500,కళ్యాణ లక్ష్మి తులం బంగారం,ఇవ్వకుండా సంవత్సర కాలంగా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వకుండా డిక్లరేషన్ ల పేరుతో ఓట్లు దండుకొని 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక అర్హత లేదని వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు,ఉపాధ్యక్షులు పత్తి రాజు,అయిలి సందీప్,జిల్లా నాయకులు బడుగు జహంగీర్,సముద్రాల శ్రీనివాస్,మల్రెడ్డి నరసింహారెడ్డి,పసునూరి వీరేశం,పట్టణ కార్యదర్శులు సుంకరి సృజన్ కుమార్,ద్వారపు రమణ,పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు, ఎస్సి మోర్చా పట్టణ అధ్యక్షులు సుక్కరాజు,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు భోగ శివ,పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎగ్గిడి సంపత్,బీజేవైఎం నాయకులు కంతుల శంకర్,మైదం భాస్కర్,పాశికంటి సంపత్,సాయిబాబా సోషల్ మీడియా కన్వినర్ కటకం వెంకటేష్,సీనియర్ నాయకులు పంపరి లక్ష్మీనారాయణ,పత్తి రాములు,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ లో గోదావరి జాలాలతోనే రిజర్వాయర్ .. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్3, (నిజంచెపుతాం)బీసంస్థాన్ నారాయణపురం మండల ప్రాంతం లో కరువు పరిస్థితులను రూపుమాపటానికి రాచకొండ ప్రాంతంలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి బస్వపురం రిజర్వాయర్ నుండి గోదావరి జాలాలను అందించి ఈ ప్రాంత రైతంగానికి సాగు నీరు అందించి శాశ్వతం పరిస్కారం చూపెందుకు అధికారులతో ప్రణాళికలు చేస్తున్నామని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నారాయణపురం మండలంలోని రైతులు ఎదురుకుంటున్న కరువు దుస్థితి పై స్థానిక కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెల్లారు.ఎలాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంతంలో ని రైతులు వర్షధారంగా భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని,గత రెండు యేండ్లుగా వర్షాలు కురియక కరువు ఛాయలు ఏర్పడ్డయని దింతో భూగర్భ జాలాలు అడుగంటి వేలాది బోరు బావులు ఎండి పోయాని,నూటికి 90% పంట భూములు బీడుగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి తెలియజేశారు.ఈ కార్యక్రములో డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు కొనరెడ్డి నర్సింహ్మ,నోముల మాధవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణారెడ్డి,పాక్స్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,రాచకొండ రమేష్,చిలివేరు అంజయ్య,గజం సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జెల్ల పరమేష్ గౌడ్



రాజపేట,డిసెంబర్3(నిజంచెపుతాం)

రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన మంత్రాల యాదమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం సామాజిక వేత్త, జెల్ల ఫౌండేషన్ చైర్మన్ పరమేష్ గౌడ్ పరామర్శించి.రూ.5000వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల యువసేన సభ్యులు మొగులుగాని రాజు,కర్ణాకర్,మచ్చేందర్,గణేష్,ప్రసాద్,భాస్కర్,కనకయ్య,మధు,మనోహర్,నాగరాజు, కమలాకర్,నగేష్ భాస్కర్,దేవి నర్సింహులు,జెల్ల బాలానర్సయ్య,గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంతాచారి 15వ వర్ధంతి



వలిగొండ డిసెంబర్ 3 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం సెంటర్ వద్ద మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి మంగళవారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ప్రత్యేక అతిధి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జోగు అంజన్న మాట్లాడుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శీలం స్వామి, బత్తిని రవీందర్, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రమేష్, పాతకోట నరేష్, పబ్బు స్వామి, మల్లం వె%ో

## శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సభలో అమరవీరుని స్మరించిన నేతలు - తెలంగాణ ఆశయ సాధనపై చర్చ



మిర్యాలగూడ డిసెంబర్ 3 (నిజం న్యూస్)

తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసి ఉద్యమానికి ఉజ్వల చరిత్రగా నిలిచిన అమరవీరుడు కాసో శ్రీకాంత్ ఆచారి 15వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మహాత్మ జ్యోతిరావు పూలే భవన్లో జరిగింది. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శిరసనగండ్ల ఈశ్వరచారి ఈ సభకు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ నాయకులు దాసరాజు జయరాజు, కోలా సైదులు, బంటు సైదులు, వినవైన శ్రీనివాస్ యాదవ్, చేగొండి మురళీ యాదవ్, రాంబాబు తిరుమలగిరి, అశోకు, నల్లగంతుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు గడగోజు చంద్రశేఖర్, చేర్యాల వెంకటాచారి, కాతోజు శ్రీనివాస చారి, గ్లాస్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకోటి భరత్, బైరోజు రవీంద్రచారి, గుంటూజు నరేంద్రచారి సభకు హాజరయ్యారు.వక్తలు మాట్లాడుతూ, శ్రీకాంతాచారి వీరమరణం వృథా కాలేదని, అతని త్యాగం తెలంగాణ సాధనకు మూలం అని తెలిపారు. కానీ, ఆయన ఆశయాలు ఇంకా పూర్తికాలేదని, వాటి సాధన కోసం పాలకవర్గాలు మరింత కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

శ్రీకాంతాచారి త్యాగానికి నివాళి

2009 నవంబర్ 29న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని త్యాగానికి సిద్ధమయ్యారు. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి డిసెంబర్ 3న తుదిశ్వాస విడిచారు. ఈ సంఘటన తెలంగాణ ఉద్యమానికి ఆవేశం నింపి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు దారి చూపించింది.

## సీతారాంపురంలో గూండా పాండురంగయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన నల్లమోతు సాంబశివరావు





మిర్యాలగూడ, డిసెంబర్ 3(నిజం న్యూస్). మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం నివాసి గూండా పాండురంగయ్య (83) వృద్ధాప్యంలో స్వర్గస్తులైన విషయం తెలిసి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సోదరుడు నల్లమోతు సాంబశివరావు వారి స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన పాండురంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎం.డి. మక్దుమ్ పాషా, శెట్టిపాలెం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, విద్యుత్ కాంట్రాక్టర్ ఉప్పల శ్రీనివాసరావు, గూండా పాండురంగయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో ఉన్న జె బి పత్తి మిల్లు యజమాన్యం సీసీఐ దళారులు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించిన రైతులు.



మునుగోడు నవంబర్ 03 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో జే బీ పత్తి మిల్లుకు వచ్చే పత్తిని తేమ మరియు నాణ్యత పేరుతో కింటల్ నుండి మూడు క్వింటాళ్ల వరకు కట్ చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సీసీఐ అధికారులు మిల్లు యాజమాన్యం, మధ్య దళారీలు కలిసి రైతులను మోసం చేస్తున్నారు. రైతుల వద్ద కట్ చేసిన పత్తిని రసీదులో వేయకుండా తరుగును తీసేసి వేస్తున్నారు ఈరోజు రైతులు మిల్లు యాజమాన్యాన్ని ప్రశ్నించడం జరిగింది. మొత్తం టోటల్ పత్తి వేసి అందులో కెళ్ళి తరుగు తీయాలి కానీ తరువు తీసేసి వేయడం ఏంటని ప్రశ్నించడం జరిగింది.

రైతుల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంతో రైతులు మెరుపు ధర్నా చేయడం జరిగింది వెంటనే మునుగోడు ఎస్సై మరియు సిబ్బంది వ్యవసాయ అధికారులు వచ్చి అక్కడ జరుగుతున్నటువంటి విషయాలను తెలుసుకొని మిల్లు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుండి ఇలాంటివి జరిగితే సహించేది లేదని చెప్పడం జరిగింది లికొసమెరుపు అధికారులు పోగానే వెంటనే మిల్లు యాజమాన్యం, సీసీఐ అధికారులు తమ పాత బుద్ధులు పోగొట్టుకోలేక రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు లిదయచేసి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దగ్గరుండి రైతులకు న్యాయం చేయవలసిందిగా చేతులు జోడించి రైతులు వేడుకుంటున్నారు...

## మొదటి సంవత్సరం అభివృద్ధి, సంక్షేమం వైపు బత్తుల లక్ష్మారెడ్డి ప్రగతిపథం




మిర్యాలగూడ, డిసెంబర్ 3(నిజం న్యూస్)

గడిచిన సంవత్సరం 2023 డిసెంబర్ 3న అఖండ మెజార్టీతో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా ఎన్నికైన బత్తుల లక్ష్మారెడ్డి గారు, ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ముందడుగు వేశారు. "ప్రజా సమస్యలు పరిష్కరించడం నా ధ్యేయం" అని ప్రజల ఓఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తున్నారు.ప్లాస్టిక్ రహిత మిర్యాలగూడ లక్ష్యం:"నా మిర్యాలగూడ" కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ రహిత పట్టణంగా మిర్యాలగూడను తీర్చిదిద్దే దిశగా పర్యావరణానికి మేలు చేసే చర్యలు చేపట్టారు. ప్లాస్టిక్ వ్యర్థాల ఉపసంహరణ, పర్యావరణ హిత విధానాల అమలు ద్వారా స్థానికులను చైతన్యవంతం చేశారు.శాంతి భద్రతల పరిరక్షణ:మునుపటి పరిపాలనలో చోటుచేసుకున్న అవాంఛనీయ సంఘటనలను నివారిస్తూ, పట్టణంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. "ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు నిరంతరం కృషి చేస్తాను," అని లక్ష్మారెడ్డి గారు పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం:ప్రజా పాలనలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వెంటనే స్పందించే విధానాన్ని అవలంబించారు. ఫోన్ కాల్ ద్వారా కూడా ప్రజల కష్టాలను తెలుసుకుని, తక్షణమే పరిష్కారం చూపే నేతగా నిలిచారు."ముమ్మందు కూడా మిర్యాలగూడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ఆచరణాత్మక చర్యలు చేపడతాను," అని లక్ష్మారెడ్డి గారు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలో ఆయన తీసుకుంటున్న చొరవ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది.

## జాతీయ స్థాయిలో బీసీ కులగణనను చేపట్టాలి



-ఈనెల 5,6 తేదీలలో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి........లింగంగౌడ్

మిర్యాలగూడ డిసెంబర్ 3 (నిజం న్యూస్)

బీసీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 5,6 తేదీల్లో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పేరుకే 50 శాతం పైగా బీసీల జనాభా ఉందని కానీ ప్రాతినిధ్యంలో మాత్రం 15 శాతం కూడా దాటడం లేదని విచారం వ్యక్తంచేశారు. అసెంబ్లీ,పార్లమెంటు సీట్లన్నీ అగ్రకులాలకే అగ్రిమెంట్లుగా మారాయని బీసీలకు ఎలాంటి అవకాశాలు దక్కడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం జనవరి 2025 లో చేపట్టే జాతి జనగణనలో బీసీ కులగణన చేయాలని అంతేకగాకుండా బీసీల జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం అసలే ఉండడం లేదని చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## భవితా కేంద్రంలోని ప్రపంచ దివ్యంగుల దినోత్సవం



ఆలేరు డిసెంబర్ 3 (నిజం చెపుతాం)

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని భవితా కేంద్రంలో మంగళవారం నాడు దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాధికారి లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.అనంతరం లక్ష్మీ మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల చిన్న చూపు చూడవద్దని,వీరిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి సరైన సహాయ సహకారాలు అందిస్తే ఎంతో ప్రతిభ కనబరుస్తారని అన్నారు.కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మంజుల మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇలాంటి పిల్లలపై చూపే ప్రేమ చాలా గొప్పదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనిచేసే శంకర్ రెడ్డి,భారతమ్మ,మమతా లను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మేఘరాజు ఐ ఈ ఆర్ పి శ్రీనివాసు,ఎల్ డి ఏ రాధిక,ఎం ఐ ఎస్ చైతన్య,సి ఆర్ పి తిరుపతి,విద్యార్థుల మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 17వ వార్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిశీలన - తక్షణ చర్యలు






మిర్యాలగూడ డిసెంబర్ 3 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: 17వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ లావూరు రవి నాయక్ తో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ సమస్యను స్థానిక ప్రజలు వార్డ్ కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చిన తర్వాత, వెంటనే స్పందించి, పనులు ప్రారంభించారు.

రవి నాయక్ తమ సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని క్లీన్ చేయడం ప్రారంభించారు. వివిధ ప్రదేశాలలో ఉన్న సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి , వార్డు ప్రజలకు వెంటనే స్పందించి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.తదుపరి, వార్డులోని డ్రింకింగ్ వాటర్ సమస్యను కూడా తీర్చేందుకు 600 కేఎల్ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టారు. సదరు కాంట్రాక్టర్ని తక్షణమే పనులు పూర్తి చేయాలని సూచించారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో 14 వ రోజుకు చేరిన అన్న ప్రసాద వితరణ





మిర్యాలగూడ డిసెంబర్ 3 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో 14వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. పులిమేడు ఆశ్రమ గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా భజనలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మిత్ర స్వామి మరియు వారి బృందం పాల్గొన్నది.అన్న ప్రసాద కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, బండారు కుశలయ్య, గుడిపాటి నవీన్ గార్ల సహకారంతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా గురు స్వామి జానకి రామ్ రెడ్డి మాట్లాడుతూ, “మన ప్రియతమ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు గత 7 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తుండడం అందరికీ తెలిసిందే. ఆయనయ్యప్ప స్వాములపై చూపించే భక్తి, శ్రద్ధ మనకు అనుగ్రహం.” అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, 25వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్టీసీ రాజా డప్పు శ్రీనివాస్, మారుతి వెంకట్ రెడ్డి, కుప్పాల శ్రీను, మిత్ర హరీష్ నవీన్, మోహన్ రెడ్డి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమోతు భాస్కరరావు కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి మాతృమూర్తి లలితమ్మకు ఘననివాళి



మిర్యాలగూడ డిసెంబర్ 3 (నిజం న్యూస్)

హైదరాబాద్ పట్టణంలోని పెద్ద అంబర్పేటలో %దీ=హా% పార్టీ సీనియర్ నాయకులు కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి గారి మాతృమూర్తి లలితమ్మ గారు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి గుంటకాండ్ల, మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్, ఎన్.భాస్కర్ రావు, రాష్ట్ర నాయకులు చాడ కిషన్ రెడ్డి, గుజ్జ యుగంధర్ రావు, మాజీ జెడ్పీవైస్ చైర్మన్ వెంకట్నారాయణ గౌడ్ మరియు బీరవోలు శ్రీ హర్ష తదితర ప్రముఖులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎన్.భాస్కర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని లలితమ్మ గారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

## గుంతల మయమైన మట్టి రోడ్డును పరమత్తులు చేయించిన బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్3,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో రైతులు పొలం పనులకు చెలుకలకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయం అయింది.రైతుల కోరిక మేరకు మట్టి పోయించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు నారాయణపురం బిజెపి మండల అధ్యక్షులు,రైతు బాంధవుడు సుర్వి రాజుగౌడ్.ఈ కార్యక్రమంలో విహెచ్పి మండల ఉపాధ్యక్షులు సుర్వి రవిగౌడ్,బిజెపి సీనియర్ నాయకులు సుర్వి క్రిష్ణ గౌడ్,ఓబిసిమోర్చా మండల ఉపాధ్యక్షులు సుర్వి లింగస్వామి గౌడ్,కిసాన్ మోర్చా మండల కార్యవర్గ సభ్యులు సుర్వి వెంకటేష్ గౌడ్,గ్రామ రైతులు,పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డి, పోలగాని శ్రీనివాస్ ధీరావత్ తండా సర్పంచ్ వెంకట్రామ్ గారి తండ్రి శ్రీను నాయక్ కు నివాళులు



మిర్యాలగూడ డిసెంబర్ 3 (నిజం న్యూస్)మిర్యాలగూడ మండలం ధీరావత్ తండా సర్పంచ్ వెంకట్రామ్ గారి తండ్రి శ్రీను నాయక్ గారు అనేక సంవత్సరాలు ప్రజా సేవలో ఉన్నటువంటి వారు. అకాల మరణం చెందడం వారి కుటుంబం, గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించింది.ఈ శోక సమయాన్ని పురస్కరించుకుని, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డి గారు, పోలగాని శ్రీనివాస్ గారు ధీరావత్ తండాకు చేరుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారితో జత కలిశారువారి పార్థివదేహానికి పూలమాల వేసి, దివంగతునికి ఘనంగా నివాళులు అర్పించారు.మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డి గారు ఈ సందర్భంగా శ్రీను నాయక్ గారి ప్రజా సేవను స్మరించి, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ విజయ్



మోటకొండూరు: డిసెంబర్ 03(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బందికి సుమారుగా 45 మందికి,వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య సమస్యను బట్టి మందులు అందజేశామని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విజయ్ తెలిపారు. మండల పంచాయతీ అధికారి ఎస్.చంద్రశేఖర్, వైద్య సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైన్స్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సు



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్3, (నిజంచెపుతాం):

తెలంగాణ మైన్స్,ఇసుక లారీ అసోసియేషన్ ఓవర్ లోడ్ పై హైదరాబాదులో తేది 8-12-2024 నాడు రాష్ట్ర నిర్వహిస్తున్నారు.ఈ సాదస్సుకు సంబంధించిన పోస్టర్లను ప్రొఫెసర్ కోదండరాం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుర్వి దామోదర్ గౌడ్,లీగల్ అడ్వైజర్ వెన్నపూజ పరశురాజ్,ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,ప్రధాన కార్యదర్శి తుమ్మల పవన్ కళ్యాణ్ రెడ్డి,కార్యదర్శి జక్కుల వెంకటేశ్ యాదవ్,నూలి రఘునాథరావు,సుర్వి రవి గౌడ్,సుర్వి మల్లేష్ గౌడ్,మేకల మహేందర్ రెడ్డి,వివిధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



-జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ ఈ ర్యాలీని ప్రారంభించారు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 03(నిజం చెపుతాం)

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో 6గ్యారంటీలు 66 అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భువనగిరి పట్టణ కేంద్రంలోని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ బైక్ ర్యాలీ అసెంబ్లీ కన్వీనర్,భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ పాల్గొని జండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మారింది పాలకులే పాలన కాదు అని కాలేశ్వరంతో కెసిఆర్ లక్ష కోట్ల దోపిడీ చేస్తే రేవంత్ కాంగ్రెస్ మూసి సుందరీ కరణ పేరుతో కాంగ్రెస్ లక్షన్నర కోట్ల దోపిడీ చేస్తూ గ్యారంటీల గారడీతో ప్రజలను మోసం చేస్తూన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ నుండి తరిమివేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నార్ల నర్సింగరావు,చందుపట్ల వెంకటేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,నీలం రమేష్,వైజయంతీ, ఎల్ఎన్ గౌడ్,పట్నం కపిల్,కౌన్సిలర్లు బోర్ర రాకేష్,జనగం నరసింహ చారి కవిత,ఉదయగిరి విజయ్ కుమార్,ఉదారి లక్ష్మీ సతీష్,పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, కిషన్ జి,రాజు,కోళ్ళోజు సతీష్,కానుకుంట్ల రమేష్,బాలస్వామి, ఉషా కిరణ్,మల్లికార్జున్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో బీసీ రాజ్యాధికారం సాధిస్తాం



టిఎస్పివి రాష్ట్ర అధ్యక్షుడు,న్యాయవాది నర్రి స్వామి

సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 3,(నిజం చెపుతాం):తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమకారుడు అమరవీరుడు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా అమరవీరుడు శ్రీకాంత్ ఆచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంత్ ఆచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం చాలా సంతోషకరం శ్రీకాంత్ ఆచారి త్యాగాన్ని కొనసాగిస్తూ బీసీ రాజ్యాధికారాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు నక్క రాజు, అనిమల్ల శ్రీరామ్,ముశం చంద్రశేఖర్,పందుల వెంకటేష్, రావుల శ్రీనివాస్,కృష్ణ సింగం,శ్రావణ్ కుమార్, అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులు



దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు

మోటకొండూరు: డిసెంబర్ 03(నిజం చెపుతాం)

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా

మోటకొండూరు మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి ఈ ఆటలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మోటకొండూరు మండల తహసీల్దార్ శాంతిలాల్ మాట్లాడుతూ...వైకల్యం ఉన్న వ్యక్తుల పట్ల భాధ్యతగా మెలగాలని,వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని కోరారు. మండల యం.పి.డి.ఓ ఇందిర మాట్లాడుతూ... దివ్యాంగులను వారు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా ప్రోత్సహిస్తూ...వారికి మేము ఉన్నామనే భరోసా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ.ఈ.ఆర్ పి.మంజుల,ఫిజికల్ డైరెక్టరు నాతి మల్లేశం,సీఆర్పిలు సత్తిరెడ్డి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లోట్రిబుల్ ఆర్ భూ బాధితులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించిన బిజెపి రాష్ట్ర నేత బూర నర్సయ్య గౌడ్



చౌటుప్పల్ డిసెంబర్ 3(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆర్ఆర్ఆర్ రోడ్డు భూ నిర్వాసితులతో కలిసి మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంతమంది పారిశ్రామికవేత్తలకు తలొగ్గి ఔటర్ రింగ్ రోడ్డుకు 28 కిలోమీటర్ల దూరంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీలో రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటును ప్రతిపాదిస్తే,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల బాధలను ఏమాత్రం పట్టించుకోకుండా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నదని, దీనివల్ల విలువైన భూములు కోల్పోయి రైతులు రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడిందని,అన్ని ప్రాంతాలలో ఉన్న విధంగానే ఓఆర్ఆర్ కు 40 కిలోమీటర్ల దూరంకి రీజినల్ రింగ్ రోడ్డును పరిధి పెంచాలని,లేనిచో భూ నిర్వాసితులకు భూమికి భూమి, అత్యధిక నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం మున్సిపాలిటీలో కమర్షియల్ ప్లాటును ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా భూనిర్వహసితుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,దోనూరు వీరారెడ్డి,దూడల బిక్షం గౌడ్,రమణ గోని శంకర్,గుజ్జుల సురేందర్ రెడ్డి,కందగట్ల బిక్షపతి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్,ముత్యాల భూపాల్ రెడ్డి,ఎశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,దాసోజు బిక్షమాచారి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్,ఉడుగు వెంకటేశం గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,ఆలె చిరంజీవి,ఢిల్లీ మాధవరెడ్డి,కాసుల వెంకటేశం,కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, బాతరాజు వెంకటేశం,జాల వెంకటేశం,బుడ్డ సురేష్,బండ శేఖర్, కానుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,డిసెంబర్ 3(నిజం చెబుతాం):

ప్రజా పాలన విజయోత్సవాలను డిసెంబర్ 01,నుండి,09 వరకు అట్టహసంగా నిర్వహించాలని ప్రభుత్వం కోరడంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మంగళవారం పురపాలక సంఘం కార్యాలయం నుండి జాతీయ రహదారిపై ప్లకార్డులతో మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు, పరిశుద్ధ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగాచైర్మన్ మాట్లాడుతూ.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో మునుగోడు నియోజకవర్గం రాష్ట్రంలోనే చౌటుప్పల్ మున్సిపాలిటీ ముందంజలో ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళుతున్నది అన్నారు.ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న శుభతరుణంలో ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలలో భాగంగాప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ, రైతుబంధు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500,/-రూకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ కింద పది లక్షల రూపాయలను, త్వరలో ప్రవేశపెట్టబోయే ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.ఈ పథకాలు అన్నిటిని ఈ తొమ్మిది రోజులుగా ఒక్కొక్క రోజు ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించాలని అన్నారు.పరిశుద్ధ కార్మికులకు రేడియం జాకెట్స్,బ్లౌజులు, మఫ్లవర్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్,పాలక వర్గం సభ్యులు వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కౌన్సిలర్స్ ఎండీ బాబా షరీఫ్, ఆలె నాగరాజు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ, కామిశెట్టి భాస్కర్, మరియు కంచరకుంట్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి ఫుడ్ ప్రాసెస్ యూనిట్ ఏర్పాటు ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,డిసెంబర్ 3(నిజం చెపుతాం):

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగాఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బ్యాంకు నుండి ఋణాలు ఇప్పించి,వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగాచౌటుప్పల్ మున్సిపాలిటీలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)ఆధ్వర్యంలో బీసీ కాలనీ ఏఎల్ఎఫ్ లో శివలింగం సంఘానికి 4.00 లక్షల రూపాయలు ఏపీజీవీబీ బ్యాంకు నుండి ఋణ సదుపాయం కల్పించి,ఆ సంఘ సభ్యురాళ్ళు అయిన ఎస్.కళమ్మ, ఎ.అండాలు తో ఇందిరా మహిళా శక్తి ఫుడ్ ప్రాసెస్ యూనిట్ ఏర్పాటు చేయించారు.ఈ ఫుడ్ ప్రాసెస్ యూనిట్ ప్రారంభోత్సవం స్థానిక

మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మహిళలందరు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి యూనిట్స్ ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు ఆర్థికంగా బలోపేతమై,అభివృద్ధి పథంలో నడవాలని తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ కే.నరసింహ రెడ్డి,మేనేజర్ శ్రీధర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ,మెప్మా టీఎంసీ బి.కవిత ఆర్పీలు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

భారత దేశంలో హిందూ మతాన్ని రక్షించండి

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అయ్యప్ప స్వామీ దేవాలయంలో అన్న ప్రసాద వితరణను మోపర్తి డిగేశ్వర్ రావు-లక్ష్మి దంపతులు నిర్వహించినారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతు భారతదేశంలో హిందూమతం రోజు క్షీణించిపోతుందని,ఈ సమయంలో హిందువులందరూ ఏకతాటిపై ఉండి హిందూ ధర్మం కోసం ప్రతి ఒక్కరు కంకణా బద్ధులై నడుం బిగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మరియు గురు స్వాములు తూర్పాటి శంకర్,చింతల సాయిలు,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,తిరందాసు జగన్నాథం,కుంటల శశికాంత్,గుండెబోయిన అంజయ్య యాదవ్, పాల్సం రాజేష్ గౌడ్, స్వామిదాస్,కొడెం రాములు,పబ్బు కుమార్, పాలమాకుల అశోక్, అనవరాజు రాజశేఖర్, మాసంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గురుకుల బాటకు అడ్డంకులు..

## రాజపేటలో అనుమతి లేదని ప్రిన్సిపాల్ నిరాకరణ

సంక్షేమ వసతి గృహాల్లో దయనీయ పరిస్థితి
మరుగుదొడ్లు,మూత్రశాలలు సరిగా లేవు
ప్రభుత్వ నిర్లక్ష్యం,కొరవడిన అధికారుల పర్యవేక్షణ
విద్యారంగంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదు..బీఆర్ఎస్ నేతఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

రాజాపేట,డిసెంబర్3(నిజంచెపుతాం)

బీఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బృందం గురుకుల బాటలో భాగంగా రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల,పాఠశాలను సందర్శనకు వచ్చిన నాయకులకుఅనుమతి లేదని,ప్రిన్సిపల్ లోపలికి రాకుండా నిరాకరించారు.లోపలికి అనుమతించకపోవడంతో నాయకులు గేటు ముందు బైఠాయించరు. సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం అక్కడి వసతుల గురించి ఒక విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. ఆ విద్యార్థి తమ సమస్యలు వారికి వివరించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజాపేట సాంఘిక సంక్షేమ కళాశాల, పాఠశాలలో సరైన వసతులు లేని కారణంగానే ప్రిన్సిపల్ ను అధికారులను అడ్డుపెట్టుకొని తమని లోనికి అనుమతించలేదని, రేవంత్ సర్కార్ వచ్చినప్పటి నుంచి విద్యార్థులుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. కనీసం వారికి నాణ్యమైన భోజనం అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. విద్యా రంగంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల పరిస్థితి అత్యంత బాధాకరంగా ఉందన్నారు. చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్పోర్ట్స్ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,టేస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగభాలు,రఘురాం, ప్రవీణ్ రెడ్డి, రాకల రమేష్,మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కాకల్లా ఉపేందర్,సంధిలాభాస్కర్ గౌడ్,ఎడ్ల బాలలక్ష్మి,ఎర్ర గోకుల జస్వంత్, గుర్రం నరసింహులు,బెడిదే వీరేష్, రెడ్డబోయిన రాజు, పల్లె సంతోష్, మోత్కుపల్లి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు "




హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెపుతాం

ఎన్ ఎస్పీ క్యాంపు,హుజుర్ నగర్ నందలి భవిత కేంద్రం నందు సమగ్ర శిక్షా అభియాన్ విద్యాశాఖ ,సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాన్గుల దినోత్సవము" ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్ర్యక్రమంకు మండల విద్యాధికారి సైదా అధ్యక్షత వహించడం జరిగింది వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాన్గుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరణైనది..అటు పిమ్మట మండల నోడల్ అధికారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాస రెడ్డి గారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా వారు ఉచిత ఉపకరణాలు,ఉచిత ఆపరేషన్స్ మరియు అలోవెన్సెస్ తదితరములు అన్ని ఇవ్వడం జరుగుతుందని,ఫిజియోథెరపి సేవలు గూడా ఇవ్వడం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందలి ఎల్ డి ఆర్ పిసేవలను వినియోగించుకోవాలని కోరనైనది. తదనంతరం పిఎస్ హెచ్ఎంసుహాసిని మాట్లాడుతూ ఈ చిన్నారులకు భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయుక్తమగును కాబట్టి ఈ కేంద్రాలను ఈ చిన్నారుల తల్లిదండ్రులు తప్పక ఉపయోగించుకొని చిన్నారుల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరనైనది..ఫిజియోథెరపీ మీరా ఈ చిన్నారుల కోసమని కేక్ తేవడం దానిని ఈ చిన్నారులతో కట్ చేయించనైనది..తదనంతరం ఆటలలో పాల్గొన్న ప్రతి ఒక్క చిన్నారికి బహుమతిని అందిచడం జరిగింది,ర్యాలీ నిర్వహించడం జరిగెను.అటుపిమ్మట మఠంపల్లి మండలం లోని ఉపాధ్యాయులు నందిపాటి సైదులు (స్కూల్ అసిస్టెంట్) వారి బాబు తేజా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిన్నారులకు పండ్లు,స్వీట్స్ అందించడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మీరా ఎల్ ఈ ఆర్ పిలు పెండెం శ్రీనివాస్ ,గోవింద్ సి ఆర్ పిలు సైదులు, ఎల్ డి ఏ అబ్దుల్ అలీం,మెసెంజర్ జయరాజు ,కేర్ గివ్ వాలంటీర్ నాగమణి మరియు హుజుర్నగర్ మండలం నందలి దివ్యాంగ చిన్నారులు వారి వారి తల్లిదండ్రులు పాల్గొనైనది

## పెన్ పహాడ్ లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం




పెన్ పహాడ్ డిసెంబర్ 3 నిజం చెప్పుతాం:

పెన్ పహాడ్ లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు మంగళవారం మండల వనరుల కేంద్రం పెన్ పహాడ్ నందు మండల విద్యాధికారి నకరికంటి రవి అధ్యక్షతన వికలాంగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది .పాఠశాలలో నూతనంగా నియామకం కాబడిన పావని మరియు ఇందు ఆధ్వర్యంలో వికలాంగ విద్యార్థులకు వివిధ క్రీడల పోటీలు నిర్వహించడం జరిగింది గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. వికలాంగ విద్యార్థులు తమ యొక్క వైకల్యాన్ని అధిగమించి చదువులో మరియు క్రీడలలో అలాగే విజ్ఞానానికి సంబంధించినటువంటి ప్రతిభా పోటీలలో తమదైన శైలిలో రాణించాలని అంగవైకల్యాన్ని అధిగమించి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ,అందుకు ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించి విద్యార్థుల ను మంచిగా తీర్చిదిద్దాలని తెలియజేసినారు .

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజ ,ఉపాధ్యాయులు రాంబాబు ,ఆనంద్ భాస్కర్, మరియు ప్రత్యేక ఉపాధ్యాయులు పావని ,ఇందు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు

## తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి కి ఘన నివాళి



హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెపుతాం

ప్రభుత్వ హాస్పటల్లో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం

హుజూర్నగర్ పట్టణంలోని అద్దరోడ్ సెంటర్లో ఈరోజు తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ ఆచారి 15వ వర్ధంతిని హుజూర్నగర్ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది

అనంతరం హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు సూపర్డెంట్ సమక్షంలో పంపిణీ కార్యక్రమం జరిగినది అనంతరం జరిగినకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ

తెలంగాణ కోసం ప్రాణాల అర్పించడం గొప్ప విషయమని తెలంగాణ సాధనకు ప్రాణత్యాగం మలుపు తిప్పిందనిసరిగ్గా 15 సంవత్సరాల క్రితం తెలంగాణ మలిదశ ఉద్యమం ఒక్కసారిగా ఉవ్వెత్తునా ఎగిసింది అదే మన శ్రీకాంత్ చారి.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చేపూరి నరసింహ చారి రాగి శ్రీనివాసచారి వీరబ్రహ్మేంద్రస్వామిదేవాలయ అధ్యక్షులు తాళ్లూరు హను మాచారి కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు గోదూరి బ్రహ్మచారి ప్రధాన కార్యదర్శి దేశోజు ఉపేంద్ర చారి పాలోజు వీరాచారి చికాకుల శ్రీనివాసచారి నెమోజు నవీన్ లింగగిరి దుర్గా నవీన్ చారి చింతూజు శివాచారి శ్రావణ్ విక్రమ్ చల్లాల శ్రీనివాసచారి శంకరాచారి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ



నేరేడుచర్ల డిసెంబర్ 3 ( నిజం చెపుతాం న్యూస్)

నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల కరికులంలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే నాసా కాంటెస్ట్ 2024 -25 లో విద్యార్థులను భాగ్యస్వాములను చేస్తూ గ్రూపులుగా విభజించి అంతరిక్షంపై అవగాహన కల్పించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారు పూర్తి చేసిన ప్రాజెక్టులను అమెరికాలో గల నాసా సంస్థకు పంపించడం జరుగుతుంది. దీనిలో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని

శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు నాసా కిట్స్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ బ చ్చులకూరి ప్రకాశం మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ ,శ్రీవిద్య డీజీఎం సుధాకర్ రావు ,ఆర్ఐ సుజిత మేడం కోఆర్డినేటర్స్ నాగేందర్ ,నాగేశ్వరరావు పాఠశాల పిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ డిన్ విజయ్ కృష్ణ ప్రాజెక్టు ఇన్చార్జ్ వీరస్వామి ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## బీసీ బాలురగురుకుల పాఠశాలలు, సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.



బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ గౌడ్.

నేరేడుచర్ల డిసెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పట్టణం పరిధిలోని రామాపురం బి సి గురుకుల నీ సందర్శించిన పిదప బిఅర్ యస్ వి రాష్ట్ర కార్యదర్శి శిగ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గురుకుల బాట లో భాగంగా గౌరవ బి అర్ యస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.అర్ ఆదేశాల మేరకు అన్ని గురుకులాలను సందర్శించాలి లోటు పాట్లను ఎత్తి చూపాలి అని ఇచ్చిన పిలుపు మేరకు బీసీ గురుకులన్ని సందర్శించిన పిదప మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బి ఆర్ యస్ పార్టీ పై ఉంది అని

గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ మంత్రులు వెళ్లాలనివిద్యాలయాల్లోకి వెళ్లండి అని దుయ్య బట్టరు,ఈ కార్యక్రమం లో బిఅర్ యస్ వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్,జిల్లా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ జయబాబు,మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు పట్టణ ప్రధాన కార్యదర్శి,చిత్తలూరు సైదులు, చిల్లేపల్లి సహకార సంఘం మాజీ చైర్మన్అనంతు శ్రీనివాస్ గౌడ్,ఇనపాల పిచ్చిరెడ్డి,జిలకర రామస్వామి,ఇంజమూరి రాజేష్,పల్లెపంగు నాగరాజు,సుందరయ్య, హుస్సేన్,నందిపాటి గురవయ్య,సత్యనారాయణ,వినాయక రావు,అరె సైదులు,బుడిగే సతీష,భరత్ గౌడ్,అశోక్ నాయక్,కత్తి అనిల్ కుమార్ పాల్గొన్నారు

## రజకుల సంఘం మండల కమిటీఎంపిక.



హుజూర్నగర్ నియోజకవర్గా అధ్యక్షుడు కొమరాజు లక్ష్మయ్య ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల డిసెంబర్ 3 నిజం చెపుతాంన్యూస్

రజకుల సమస్యల పట్ల వారి సంక్షేమం పట్ల పలు రకాల వివక్షతలను ఎదుర్కొంటూ పోరాటం చేస్తుందని సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు కొమరాజు లక్ష్మయ్య నేరేడుచర్ల మండల కమిటీ నియామక సందర్భంగా తెలిపారు. మండలానికి చెందిన రజక సేవాసంఘంలో చురుకు పనిచేస్తున్న కమిటీ బాధ్యతలు అప్పగించినామని సోమారం గ్రామానికి చెందిన పగిడిమర్రి అచ్చయ్య ను అధ్యక్షుడు గా పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన చిలకరాజు సతీష్ ను ప్రధాన కార్యదర్శిగా సోమారం గ్రామానికి చెందిన కొమరాజు శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు గా ఎల్లారం గ్రామానికి చెందిన చిలకరాజు జానయ్యను కోశాధికారి గా నియమించి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు రజక సేవా సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కొమరాజు లక్ష్మయ్య తెలిపారు.

## పల్ల శ్రీనివాసరావు తాంత్రి తో ఇరుముడి శబరిమలై కి బయలుదేరిన అయ్యప్పలు



పెన్ పహాడ్ డిసెంబర్ 3 నిజం చెపుతాం:

మండల పరిధిలోని లింగాల గ్రామ 18వ మహాపడి నిమ్మల వెంకన్న గురుస్వామి ఇరుముడి 12వ పడి గురుస్వామి చెరుకుపల్లి నాగేశ్వరరావు గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజు అయ్యప్ప స్వామి దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు పల్ల శ్రీనివాసరావు తాంత్రి ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టినారు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలతో అయ్యప్పలు క్షేమంగా శబరిమల యాత్ర కొనసాగాలని గురుస్వామి మాలాధారణ స్వాములను ఇరుముడి సాములను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ధనియాకుల వెంకటేశ్వర్లు, పాలకూరి రవి, కొలిపాక వంశీకృష్ణ , కత్తి ఉపేందర్ , మామిడి సైదులు , మాతంగి అరవిందు , తెలంగాణ వికాసంతి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు, స్వాములు సలిగంటి నాగయ్య గురు స్వామి, అనంత సైదులు, రేగంటి నాగరాజు, నకిరేకంటి మధు, చిలక రాజు కృష్ణ, దిగుంట్ల సుబ్బు, పగిడి వంశీ, చలిగంటి మనోజ్, కుంభం శ్రీనివాస్, హనుమంతు గోపి, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజాపాలన విజయోత్సవాలు



ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించన మున్సిపల్ కార్యాలయం.

నేరేడుచర్ల డిసెంబర్ 3 ( నిజం చెపుతాం న్యూస్):

అర్బన్ డే పురస్కరించుకొని మున్సిపాలిటీ కార్యాలయం నుండి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించటం జరిగినది. తదుపరి 22 సమ భవన సంఘంగ్రూపులకు వివిధ పథకాల క్రింద విడుదల రెండు కోట్ల అరవై లక్షల రూపాయిలు చెక్ లు పంపిణీ చేయటం జరిగినది పారిశుధ్య సిబ్బంది అయిన శ్రీమతి ఇంజమూరి యల్లమ్మ, కి బెస్ట్ శానిటేషన్ ఎంప్లాయి గా గుర్తించి సన్మానించటం జరిగినది పారిశుధ్య సిబ్బంది అందరికీ తేది: ప్రజావారోత్సవాల మొదటి రోజు నాడు చేసిన బ్లడ్ టెస్ట్ లకు సంబంధించి హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయించి మందులు ఇప్పించటం జరిగినది. ఈకార్యక్రమంలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ కమిషనర్ అశోక్ రెడ్డి వార్డు కౌన్సిలర్లు కొణతం వెంకట రెడ్డి రణపంగ నాగయ్య , కొదమగుండ్ల సరిత నగేష్ కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఆర్. పి.లు సభ్యులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని 5 పోలీస్ స్టేషన్ లకు 31 మంది కొత్త కానిస్టేబుళ్లకు పోస్టింగ్




హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెపుతాం

31 మందికి కొత్తగాకానిస్టేబుల్ పోస్టింగ్ఇచ్చిన సూర్యాపేట జిల్లా ఎస్పీ వారికి సర్కిల్ ఇన్స్పెక్టర్ జిచరమంద రాజు కొత్తగా పోస్టింగ్ కు వచ్చిన పోలీస్ కానిస్టేబుళ్లకు పోలీస్ విధుల గురించి, ప్రజలతో ఎలా మెలగాలి,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించాలి, శాంతి భద్రతలు ఎలా కాపాడాలి అనే విషయాల మీద వారికి అవగాహన కల్పించి, మంచిగా విధులు నిర్వహించి, సూర్యాపేట జిల్లాకు, పోలీస్ స్టేషన్ కు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారికి సూచనలు చేసినారు.ఇట్టి కార్యక్రమం నందు సర్కిల్ పరిధిలోని 5 పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో .ఘనంగాశ్రీకాంతాచారి వర్ధంతి.



శ్రీకాంత్ చారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న .

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సురేష్ బాబు.

నేరేడుచర్ల, డిసెంబర్ 3(నిజం చెపుతాం న్యూస్):

మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంతచారి వర్ధంతిని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ -సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీకాంతాచారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణాలను అర్పించిన తెలంగాణ ముద్దు బిడ్డ శ్రీకాంతాచారిని ఆశయంగా తీసుకోని నేడు రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన ఉద్యమించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎ ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశాబాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనంతు శ్రీను, నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డుపల్లి సుందరయ్య, ఇనపాల పిచ్చిరెడ్డి, మర్రు శ్రీను, సైదిరెడ్డి, పల్లెపంగ నాగరాజు, హుస్సేన్, ఇంజమూరి రాజేశ్, సుదర్శన్, వినాయకరావు, భరత్ తదితరులు పాల్గొన్నారు .

## బూరుగడ్డ దేవాలయంలోశ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెపుతాం

మన బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో

క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజగంధ సింధూరము పానకం, వడపప్పు, పండ్లు నారికేళము పులిహోర వడమాలప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలు ఈ కార్యక్రమానికి సహకరించినవారు:- జనిగాల శ్రీనివాస్ గౌడ్ దంపతులుఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, యరగాని పూర్ణ, వెంకటేశ్వర్లు, వీరస్వామి, ముడుంబై లక్ష్మి, సక్కుబాయమ్మ, అనసూర్యమ్మ, అరుణమ్మ, ఆలయ సిబ్బంది, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో ఘన విజయం సాధించిన విద్యార్థులు



హుజూర్ నగర్ డిసెంబర్ 3 నిజం చెపుతాం

హర్షం వ్యక్తం చేసిన ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ కుసుమ

బెయిలినేట్ ఒలిమ్ విద్యా సంవత్సరం: 2024-25 విద్యా సంవత్సరానికి గాను విజయ విద్యా మందిర్ హై స్కూల్ హుజూర్ నగర్ నందు సెప్టెంబర్ నెలలో ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో భారతదేశ స్థాయిలో నిర్వహించిన పెయింటింగ్ ఒలింపియాడ్ లో నాలుగవ తరగతి విద్యార్థి బయ్యారపు అభిషేక్ చిత్రీకరించిన చిత్ర పటానికి 36/50 మార్కులతో గోల్డ్ మెడల్ సాధించినాడు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ కుసుమ గోల్డ్ మెడల్ విన్నర్ బయ్యారపు అభిషేక్ ప్రతిభను మెచ్చుకొని అభినందనలు తెలిపి ప్రతిభ అవార్డ్ మరియు ఒలింపియాడ్ సర్టిఫికేట్ అందించారు. మరియు ఆయా తరగతులలో మరి కొంతమంది విద్యార్థులు వారి యొక్క ప్రతిభను ప్రదర్శించారు ఈ సందర్భంగా తల్లి దండ్రులు తమ ప్రతిభని చూసి సంతోషం వెలిబుచ్చారు.తోటి విద్యార్థులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్, క్రాంతి,శ్రీకాంత్, శ్రీధర్, నాగులు పాషా,ఫరీనా అనుష, రమ, భవాని, సల్మా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.



దివ్యాంగుడు అనాధ నిరుపేదైనా సాయిచరణ్ కు ఆర్థిక సాయం చేసిన క్లబ్ సభ్యులు.

నేరేడుచర్ల డిసెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవసందర్భంగారామాపురంనందుదివ్యాంగుడు,అనాధ నిరుపేదైన సాయి చరణ్ కు నెలకు సరిపడు రేషన్ తో పాటు బట్టు మధు కందిబండ శ్రీనివాస్ రావు గారు 2000 రూపాయలు ఆర్థిక సాయంఅందించడం జరిగింది,

ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు పాల్గొని దివ్యాంగులను వారిలో నైతిక సామర్థ్యాన్ని పెంపొందించి, సమాధరణ, గౌరవభావం మరియు వారికి మద్దతుగా సమాజం నిలిచినట్లయితే వారు జీవితంలో గొప్పగా రానీస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్, పూర్వ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, విశ్వనాథ్, పాశం లుకాస్,చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా శ్రీకాంత్ వర్మ, రవి యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక.





పెన్ పహాడ్ డిసెంబర్3. నిజం చెపుతాం:

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ధనియాకుల శ్రీకాంత్ వర్మ. వీరబోయిన రవి యాదవ్. లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నవంబర్ 29 30 జనవరి 1 న. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ మూడవ మహాసభలు నందు వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడవసారి ధనియాకుల శ్రీకాంత్ వర్మ. రెండోసారి వీరబోయిన రవి యాదవ్ లు ఎన్నికైనారు. సిపిఎం బలోపేతం కొరకు నిర్వీరామంగా కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని వారు తెలిపారు.

## ప్రపంచ దివ్యంగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాచారచన పోటీలు.

నేరేడుచర్ల్ డిసెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్:

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు సమాజంలోని దివ్యాంగ విద్యార్థులు వ్యక్తుల పట్ల సమారాధన గౌరవభావంపై పెంపొందించే విధంగా అవగాహన సమావేశం ఏర్పాటు చేయనైనది. విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించడమైనది విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చేతుల మీదుగా అందించనైనది పాల్గొన్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు వెంకటేశ్వరరావు నరసింహారావు మాధవి నాగమణి హప్రోన్ ఎన్ వి టి భానుమతి జానయ్య వెంకటరెడ్డి డికోజి యాదగిరి రామ్మూర్తి కే ఎస్ రెడ్డి కేఎస్ రావు లాల్ సాహెబ్ విజయలక్ష్మి సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## అన్నదానం మహా గొప్ప దానం



చిలుకూరు న్యూస్, డిసెంబర్ 03 ( నిజం చెప్తాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు కాలవొడ్డు శ్రీ శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఈరోజు మాఘ మాసం మొదటి మంగళవారం సందర్భంగా స్వామి వారి దేవాలయంలో దేవాలయం ప్రధాన అర్చకులు చిన్నా పట్నం రజనీకాంత్ ఆచార్య అయ్యగారి రెండవ కుమారుడు సిహెచ్. శ్రీరామ్ ఆచార్య పుట్టినరోజు సందర్భంగా శ్రీ శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో, దేవాలయ ప్రధాన అర్చకులు చిన్న పట్నం రజనీకాంత్ ఆచార్యుల వారి ఆధ్వర్యంలో స్వయంగా వారి సతీమణి గోదాదేవి మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నదాన ప్రసాదములు అందించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఈ చిలుకూరు గ్రామము కాలవొడ్డు ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీశ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు కృపా కటాక్షములు ఈ గ్రామము మరియు గ్రామ పరిసర ప్రాంతాల వారికి నిత్యము వారిపై దీవెనలు ఉండాలని కోరుకుంటూ ఈ స్వామివారి సన్నిధానంలో వచ్చిన ప్రతి ఒక్క భక్తులు స్వామి వారి కృపాకటాక్షంలో పాత్రులు కాగలరని వారిని దీవిస్తూ ఆశీర్వదించినారు. ఈ ఆలయ చైర్మన్ కొదారి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ మాధవరపు లక్ష్మయ్య, కమిటీ సభ్యులు, కట్టెకోల చంద్రయ్య, సెంబి రెడ్డి, కొదారి శీను, రోజా భవాని, మరియు భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన వాటర్ హీటర్...



కోదాడ (కొమరబండ )న్యూస్ డిసెంబర్ 03( నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపాలిటీ పరిధిలో గల కొమరబండ గ్రామంలో వాటర్ హీటర్ పట్టుకుని విద్యుత్ షాక్ తో గృహిణి మృతి చెందిన సంఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమరబండ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమరబండ గ్రామంలో షేక్ నస్రిన్ భర్త మహమూద్ వీరికి ఇద్దరు పిల్లలు. పిల్లల స్నానం కోసం వాటర్ హీటర్ తోటి నీటిని వేడి చేస్తున్న క్రమంలో షేక్ నస్రీన్(28) విద్యుత్ షాక్ తగిలింది. స్థానికులు గమనించి హుటాహుటిన ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త మహమ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## నేరేడుచర్ల పట్టణ పరిధిలో 6 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత.

నేరేడుచర్ల డిసెంబర్ 3( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పట్టణ పరిధిలోని రామాపురంలో ఓ గృహంలో దాచి ఉంచిన 6 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ మంగళవారం సాయంత్రం తెలిపారు. వీరమల్ల శ్రీనివాస్ గృహంలో అక్రమంగా నిల్వచేసి ఉంచినట్లు సమాచారం అందడంతో సోదాలు నిర్వహించి పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన వర్కింగ్ జర్నలిస్టులు



చౌటుప్పల్,డిసెంబర్ 3(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించి, అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాలను కూడా ఇప్పించాలని ఆర్డీవో శేఖర్ రెడ్డికి చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోనూరు రాంరెడ్డి ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

## ఆరుగ్యారంటీల హామీల అమలులో కాంగ్రెస్ విఫలం.. మాజీ ఎంపీ బూర



రాజాపేట,డిసెంబర్3 (నిజంచెపుతాం)

2023 అసెంబ్లీ ఎన్నికల వేళ 100 రోజుల్లో 6 గ్యారంటీలు ఏడాదిలో 66 వాగ్దానాలు ఐదేళ్ల పదవీకాలంలో మేనిఫెస్టో హామీలను నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ఏడాది పాలనను పూర్తిచేసుకున్న సందర్భగా ప్రజలను విజయోత్సవాల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటిలను 400 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో ఈరోజు రాజపేట మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను, మరియు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్,జిల్లా మహిళ మొర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, బిజెపి సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి,దాచేపల్లి శ్రీనివాస్, కాయితి బాల్ రెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి,బూరుగు శేఖర్ రెడ్డి,మార్క శివకుమార్ మరియు జిల్లా,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం లక్ష్యసాధనకు అడ్డు కాదు..ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజాపేట,డిసెంబర్3(నిజంచెపుతాం)

వైకల్యం అనేది అడ్డు కాదని దివ్యాంగులను కూడా సాధారణ పిల్లలేనని ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.మంగళవారం రాజాపేట లోని భవిత సెంటర్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై సెంటర్లో నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు ఉమ్మడి నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి,మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లతో కలిసి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ వైకల్యం అనేది అడ్డు కాదు ప్రతి ఒక్కరిలోనూ ప్రతిభ ఉంటాయని పేర్కొన్నారు.రాజపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత మాట్లాడుతూ పేరెంట్స్ నిరత్సాహ పడవద్దని మానసిక ధైర్యం అందజేశారు. ప్రతి ఒక్కరిలో చదువుకొనుటకు నైపుణ్యాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ నిర్వాహకురాలు ఐఆర్పి సంధ్యారాణి, మండల ఎంఆర్సి సిబ్బంది రాజాపేట ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి భోజనాన్ని గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ అందజేసి పిల్లలకి స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెబుతూ గౌటే లక్ష్మన్ ను చేనేత శాలువాతో సత్కరించారు. కార్యక్రమం విజయ వంతం పట్ల సంధ్యారాణి కృతజ్ఞతలు చెప్పారు.

## చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది



నా రాజకీయ రంగ ప్రవేశమే చేనేత కార్మికుల సమస్యలతో ప్రారంభమైంది

ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారితో మాట్లాడి నేతన్నలకు 350 కోట్ల రుణమాఫీ చేయించాను

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి నేతన్న లకు రుణమాఫీ చేయిస్తా

త్రిఫ్ట్ పథకాన్నియథావిధిగా కొనసాగిస్తాం

సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో రాజ గోపాల్ రెడ్డి

చౌటుప్పల్,డిసెంబర్ 3(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత సమస్యలపై పోరాటం తోటే నా రాజకీయ రంగ ప్రవేశం జరిగిందని, చేనేత అన్నలకు నాకు అవినాభావ సంబంధం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాలు, పేదలు,నిరుద్యోగులు, రైతులు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొని కులాలకు,మతాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమాన్ని చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని,తెలంగాణ ఒక పార్టీదో,ఒక కుటుంబంతో కాదని, ప్రజా ఉద్యమం ద్వార తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నామని గుర్తు చేసారు.గత పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికులకు న్యాయం జరగలేదన్నారు.గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల్ని,చేనేత రంగాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకున్నారే తప్పా నిజమైన ప్రేమ చూపించలేదన్నారు.గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు వారితో నేపించి చేతులు దులుపుకొందని, పదేళ్ల పాటు చేనేతక సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహించకుండా సంఘాలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు.గత ప్రభుత్వం అన్ని రంగాలను,అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని,వాటి నుండి కోలుకోవడానికే ప్రభుత్వానికి సమయం పడుతుందని,గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు మిత్తి కడుతూ పథకాలను కొనసాగిస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకట్ రెడ్డి రాజు, కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మునుగోడు నవంబర్ 03 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామానికి చెందిన బుడగపాక అంజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతుగా 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బురిగిపాక రవి, జనగల సైదులు, వనం యాదయ్య, గోదల శంకర్ రెడ్డి, జనుగల ముత్యాలు, వంగూరి అశోక్, కదిరి లింగయ్య, చిలుముల రుద్రయ్య, బుడిగపాక అంజయ్య, కాశయ్య, ముత్తయ్య, అంజయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## బాలిక కనబడుటలేదు



చౌటుప్పల్,డిసెంబర్ 3(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన బాలిక మిస్సింగ్ సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం కేంద్రం లోని మణికంఠ వెంచర్ లో నివాసం ఉండే పద్మశాలి కులానికి చెందిన బొట్టు బత్తుల మాధవి(35) భర్త రవి లకు ఒక కొడుకు,ఒక కుమార్తె బొట్టుబత్తుల హాసిని(17)ముంబాయి లో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతుంది.నవంబర్ 27న ఆమె ముంబాయి నుండిచౌటుప్పల్ కు వచ్చింది.02-12-24 న భార్య భర్తలు ఇరువురు ఉదయం 9:00 గంటలకు చౌటుప్పల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని బట్టల షాపుకు వెళ్లగా,కుమార్తె ఒక్కతే ఇంట్లో ఉందన్నారు.వారు బట్టల షాపు నుండి రాత్రి సుమారు 8:45 గంటలకు తిరిగి ఇంటికి చేరుకున్నారు.వారు వచ్చేసరికి వారి కుమార్తె ఇంట్లో లేకపోవడంతో చుట్టుపక్కల వెతికిన కూడ ఎక్కడ కనపడలేదని,ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారు.తను 5.3 ఎత్తులో ఉండి తెలుపు రంగులో ఉంటుందని తెలిపారు.అమ్మాయి తల్లిదండ్రులు చింతకింది శేఖర్ కుమారుడు మణిరామ్(18) పై అనుమానం ఉందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. అమ్మాయి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని స్థానిక ఎస్ఐ కనకటి యాదగిరి ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## బీఆర్ఎస్ గురుకుల బాటకు అడ్డంకులు.. రాజపేటలో అనుమతి లేదని ప్రిన్సిపాల్ నిరాకరణ



సంక్షేమ వసతి గృహాల్లో దయనీయ పరిస్థితి

మరుగుదొడ్లు,మూత్రశాలలు సరిగా లేవు

ప్రభుత్వ నిర్లక్ష్యం,కొరవడిన అధికారుల పర్యవేక్షణ

విద్యారంగంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదు..బీఆర్ఎస్ నేతఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

రాజాపేట,డిసెంబర్3(నిజంచెపుతాం)

బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బృందం గురుకుల బాటలో భాగంగా రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల,పాఠశాలను సందర్శనకు వచ్చిన నాయకులకుఅనుమతి లేదని,ప్రిన్సిపల్ లోపలికి రాకుండా నిరాకరించారు.లోపలికి అనుమతించకపోవడంతో నాయకులు గేటు ముందు బైఠాయించరు. సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం అక్కడి వసతుల గురించి ఒక విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. ఆ విద్యార్థి తమ సమస్యలు వారికి వివరించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజాపేట సాంఘిక సంక్షేమ కళాశాల, పాఠశాలలో సరైన వసతులు లేని కారణంగానే ప్రిన్సిపల్ ను అధికారులను అడ్డుపెట్టుకొని తమని లోనికి అనుమతించలేదని, రేవంత్ సర్కార్ వచ్చినప్పటి నుంచి విద్యార్థులుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. కనీసం వారికి నాణ్యమైన భోజనం అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. విద్యా రంగంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల పరిస్థితి అత్యంత బాధాకరంగా ఉందన్నారు. హాస్టల్లో సమస్యలను రాజకీయ కులంతో చూడొద్దని.. సమస్య మూలాలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. గురుకులాల్లో లెక్చరర్లు సరిగా లేరని, సరైన మరుగుదొడ్లు, మూత్రశాలు లేక విద్యార్థులు సతమతమవుతున్నారని రాజపేటలో 650 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఇద్దరే స్కావెంజర్లు ఉన్నారని. నేటికీ స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వక విద్యార్థులు క్రీడల్లో వెనుక పడుతున్నారన్నారు. అనేక సమస్యలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. 12 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గురుకులాలు తనప్రభను కుల్పోతున్నాయని. గత కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల పిల్లలకు కార్పోరేట్ విద్య అందించాలనే సదుద్దేశంతో గురుకుల పాఠశాలల ను ప్రారంభించారన్నారు. ఈ సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు.

# శ్రీకాంతాచారి జయంతి వర్ధంతిని ప్రభుత్వాలు నిర్వహించాలి

**- మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, పుచ్చకాయల రామకృష్ణ, అహ్మద్ ఖాన్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3,( నిజం న్యూస్ )మహబూబాబాద్ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఆయనకు తెలంగాణ ఉద్యమకారుల తరపున ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పుచ్చకాయల రామకృష్ణ మాట్లాడుతూ, మాలాంటి ఎందరో ఉద్యమకారులకు ఆదర్శప్రాయుడైన శ్రీకాంత్ చారి మరణం బాధాకరమైన విషయం.ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.అలాగే ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ప్రతి ఉద్యమకానికి 250 గజాల భూమి, అమరవీరుల కుటుంబాలకు పెన్షన్ ఇస్తామనే విషయాన్ని విస్మరించిందని, త్వరలోనే ప్రభూత్వం ఉద్యమకారులకు చేసిన"వాగ్దానాన్ని"నిలుపుకోవాలని, పుచ్చకాయ రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన తో బాటు ఉద్యమకారులు అహ్మద్ ఖాన్, చెక్కల అశోక్,బొర్రాజు లింగన్న, ఉదయ్, పైండ్ల యాకయ్య తో బాటు, దొడ్డి కొమురయ్య నిర్మాణ కమిటీ ఖమ్మం జిల్లా చైర్మన్అబ్దుల్ రెహమాన్, మహబూబాబాద్ జిల్లా కమిటీ చైర్మన్ గూగులోత్ శక్ర నాయక్, గార్ల మండలం కమిటీ అధ్యక్షుడు పానుగంటి రాధక్రృష్ణతదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ పురుష లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్.**



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 03,( నిజం న్యూస్) మంగళవారం ఆషాడై కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో లెప్రసీ కేస్ డిటెక్షన్ లో భాగంగా, కుష్టు రహిత జిల్లాగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, పక్షోత్సవాల భాగంగా ప్రతి ఆశ కార్యకర్త రోజు 30 ఇండ్లను సందర్శించి, ఇండల్లోని వారిని ఏమైనా ముద్ద బారిన మచ్చులు, రాగి వర్ణం గల స్పర్శ లేని మచ్చులు ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దగ్గరికి పంపించాలని, త్వరగా గుర్తించి మందులు వాడినచో అంగవైకల్యం రాకుండా కాపాడే వారు అయితారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో స్త్రీ పురుష నిష్పత్తి తక్కువగా ఉందని అబార్షన్ అయిన వారి ఇంటిని సందర్శించి వివరాలు తెలుసుకోవాలని, స్త్రీ పురుష లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు రెండు వారాల్లో నమోదు చేయాలని మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సాగర్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, జ్యోతి హెల్త్ సూపర్వైజర్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగులకు చేయూతనిస్తాం పత్తి నర్సింహారెడ్డి



చెన్నారావుపేట్ రిపోర్టర్ డిసెంబర్ 3(నిజం చెపుతాము ) చెన్నారావుపేట అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రాథమిక పాఠశాల పాపయ్యపేటలో నిర్వహించడం జరిగింది.వైకల్యం దేనికి అడ్డు రాదని అడ్డు కాదని నిరూపించే ఆదర్శనీయులు ఆత్మస్థైర్యంతో అవిటితనాన్నిఓడించే దీరులు మన దివ్యాంగులు సమాజంలో వారికి సమాన అవకాశాలు కల్పిస్తూ చేయూతనిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.పాఠశాల విద్యార్థులు దివ్యాంగుల గురించి ఉపన్యాసము మరియు వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పత్తి నరసింహారెడ్డి హై స్కూల్ హెడ్మాస్టర్ ప్రభాకర్ రావు, శాంతా మేరీ మరియు బాలు పాల్గొనడం జరిగింది.

# అమరుడు శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిది

**-ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి**



తొర్రూరు డిసెంబర్ 03 (నిజం చెప్పుతాం)మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేరని ఎస్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. శ్రీకాంతాచారి 14వ వర్ధంతిని పురస్కరించుకొని హరిపిరాల ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి ప్రాలవరాలవేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలు మరవద్దు అన్నారు.తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాసోజు శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.శ్రీకాంత్ చారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారిని స్మరిస్తూ ఆయనకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయులు ఎం.రవి,మధుకర్ రెడ్డి,రాజేశ్వర్, నారాయణ,కుమార్,సంపత్ కుమార్,శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా,మహేందర్, సంపత్, ఆంజనేయులు, రాజు,చంద్ర ప్రకాష్, నిమ్మల రవి, మౌనిక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో విద్యా కమిషన్ సభ్యుని పర్యటన

మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, డిసెంబర్ 3,( నిజం న్యూస్).తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యావ్యవస్థలోసంస్కరణలను తీసుకురావడానికి రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండలంలో జ్యోతిబాపూలే బాలికల గురుకులం, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం, ఎస్సీ బాలికల హాస్టల్ను, మైనారిటీ బాయ్స్ గురుకులం మహబూబాబాద్ నందు అదేవిధంగా ఆశ్రమ స్కూల్ బాయ్స్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ మైబాద్ సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు పాఠశాలల్లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగాపరిశీలించారు.పాఠశాలకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులు వంటగది డైనింగ్ హాల్. బాత్రూమ్స్, డార్మిటరీ రూమ్స్, అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పిల్లల ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్ని రకాల ప్రమాణాలను పాటించాలని ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించి మాత్రమే వంట సామానులను స్వీకరించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం అయి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. వారి జీవితంలో ఏమవుతారు ఇప్పటి నుండే ఒక అంబిషన్ ఏర్పాటు చేసుకోవాలని దాన్ని సాధించే విధంగా ప్రయత్నం కొనసాగించాలని గమ్యాన్ని చేరేవరకు అలుపెరగకుండా కృషి చేయాలని తెలిపారు. %వా%ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని నాణ్యమైన విద్యను అందించడంలో అధికారులు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ సందర్శించి విద్యార్థులతో పాటు భోజనం చేసి వంట చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రిన్సిపాల్కు మరియు వంట సిబ్బందికి తెలియజేశారు,వీరి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి పదో తరగతి విద్యార్థులకోసంఉపయోగిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్ ని తెలియజేస్తూ అందరూ కూడా 10/10 సాధించే విధంగా కృషి చేయాలని మెనూ ఫాలో అవుతూ విద్యార్థులకు పుష్టికరమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఆర్డీవో , బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి, ఎస్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సైదానాయక్ , మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ అజాద్ జి సి డి వో ,



విజయ కుమారి , మండల విద్యాశాఖ అధికారులు,ఎస్సీ హాస్టల్ వార్డెన్ రజనీ దేవి, కేజీబీవీ ప్రత్యేక అధికారి సునీత, జ్యోతిబా పూలే గురుకులం ప్రిన్సిపల్ రాధిక, సీఆర్పీలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా... పటిష్ట బందోబస్తు ఏర్పాటు

రామగుండం డిసెంబర్ 3. (నిజం చెపుతాం). -పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ముఖ్యమంత్రి గ్రూప్-4తో పాటుగా..వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను అందజేత.పలు అబివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా.. పెద్ద కల్వలలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, రామగుండ%శీ% పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా... పెద్దపల్లి రంగంపల్లి లోని, వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్నారు. ఎస్పి లు-07,అదనపు ఎస్పీ లు-03, డి.ఎస్.పి/ఏసీబీ లు-15, సిఐ లు-48, ఎస్సైలు లు - 124, మహిళా ఎస్ఐ లు -15, ఏ ఎస్ ఐ/హెచ్ సి లు -316.,పీ సి లు - 846, హెచ్ జిలు -384 మంది, క్యూ ఆర్ టి -మెంబెర్స్ -70, స్పెషల్ పార్టీ లు -10 పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా..బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, సిపి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్,పబ్లిక్ మీటింగ్,శిల పలకాల ప్రారంభోత్సవాల,రుప్ టాప్,పబ్లిక్ మీటింగ్, డయాస్,పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి,అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా...జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు.పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి,డి.ఎస్.పి/ ఏసీపి లు ఇంచార్జీ లుగా,బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని,అన్నారు.రోప్ పార్టీలు,రోడ్ ఓపెనింగ్ పార్టీ లు,పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్,బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యటన సందర్భంగా..పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి,విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని,ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి తెలిపారు.సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ..పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్,కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ. రాజు,రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







# ఫిబ్రవరి అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు కనీస వేతన చట్ట ప్రకారం 18 వేల రూపాయల వేతనం నిర్ణయించాలి

**- ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి.**
**- తొర్రూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలితకు ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి.**

తొర్రూరు డిసెంబర్ 03 (నిజం చెప్పుతాం )ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కనీస వేతన చట్ట ప్రకారం 18 వేల రూపాయల నెలసరి వేతనం నిర్ణయించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటియు) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆశా వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలితకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రం తీసుకున్న మెడికల్ ఆఫీసర్ వెంటనే స్పందించి మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రెసిడెంట్ ఆకు మాధవి మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆశా వర్కర్ల జీవితం మారడం లేదని ఆశా వర్కర్లు అందరూ సంఘటితంగా ఉన్నప్పుడే మన సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని అన్నారు. కనీస వేతన చట్ట ప్రకారం ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల నెలసరి వేతనం అందజేయడమే కాకుండా.. పీఎఫ్, ఈఎస్ఐతో ఉద్యోగ భద్రత కల్పించాలని.. గతంలో ఇచ్చిన హామీ ఆశా వర్కర్లకు 50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని.. రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు వర్తింపజేయాలని... సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన సెలవులు వర్తింపజేయాలని... ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.



# కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం

రామగుండం డిసెంబర్ 3. (నిజం చెపుతా%శీ%) -ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతా-అభివృద్ధి పనులకు సీఎంచే శంకుస్థాపన - పత్తిపాక రిజర్వాయర్పై స్పష్టమైన ప్రకటన-పెద్దపల్లిలో సభను విజయవంతం చేయాలిడిసెంబర్ ,4 వ తేది. బుధవారం రోజున యువశక్తి యువవికాస విజయోత్సవ సభ సందర్భంగా.. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని పెద్దపెల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో... మంగళవారం రోజున ఏర్పాటు చేసిన పత్రిక, మీడియా సమావేశంలో రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మీడియా సమావేశంలో మాట్లాడుతూ..బుధవారం పెద్దపల్లిలో యువ వికాస విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క,వివిధ శాఖల మంత్రులు బహిరంగ సభలో పాల్గొననున్నారని మంత్రి తెలిపారు.ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు.పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు.ప్రాజెక్టు సర్వే కోసం నిధులు కేటాయింపు చేస్తారని వివరించారు.పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు ప్రకటన కూడా చేయనున్నారని తెలిపారు.పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన,జిల్లా కేంద్రంలో రూ.5కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్బీ పెండింగ్ రోడ్ల పూర్తికి శంకుస్థాపనలు చేస్తారన్నారు.రూ.10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి,సుల్తానాబాద్, మంథని,రామగుండం మున్సిపాలిటీల పరిధిలో రూ.51 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించనున్నట్లు వివరించారు.ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.80 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారని,కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ. 25కోట్లతో,పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ.7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు.రూ.6కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ,రూ.5కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి,రూ.12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చెస్తారని మంత్రి తెలిపారు. రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు,మంథనిలో బ్రిడ్జి,రోడ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్గ్రేడ్ చేస్తూ..పనులకు శంకుస్థాపన చేస్తారని, గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం,పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని,150 పడకల ఆస్పత్రిగా.. అప్గ్రేడ్ చేసే పనులను సీఎం ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.పెద్దపల్లి రూరల్, మహిళా,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లతోపాటు, ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై ప్రకటన చేస్తారని తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి అన్ని హంగులతో పనులు నిర్వహించేలా శంకుస్థాపన చేయడంతోపాటు, ఆర్అండ్బీ,పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు.రూ. 23వేల కోట్ల రూపాయలతో,రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 60,619 రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు.సీఎం సభలో 500 మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు,గ్రూప్- 4,ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా..నియామక పత్రాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు.సీఎం సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువత,మహిళలు,అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,







కార్పోరేషన్ల చైర్మన్లు జనక్ ప్రసాద్,ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప,మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు ఊట్ల వరప్రసాద్,బుషనవేని సురేశ్ గౌడ్,బండారి రామ్మూర్తి,నూగిళ్ల మల్లయ్య,మస్రత్,సర్వర్ పాషా,ముడుసు సాంబరెడ్డి,బొడ్డుపల్లి శ్రీనివాస్,భూతగడ్డ సంపత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. f

# డిసెంబర్ 2 నుండి 8 వరకు పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జి మురళీధర్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3, (నిజం న్యూస్)మంగళవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి మురళీధర్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ సిబ్బందితో చేస్తూ, ఇంటి వద్ద గాని లేదా ఆఫీస్ వద్ద ఒక గదిని విడిచేటప్పుడు నేను అన్ని విద్యుత్ పరికరాలను ఆఫ్ చేస్తానని, నేను ఎక్కువగా ఖాళీ నడకన సైకిల్పై లేదా ప్రజా రవాణా బస్సులలోనే ప్రయాణిస్తానని, నీటిని వృధా చేయకుండా ఉంటానని,నేను నల్ల కుళాయిలను ఉపయోగించిన తర్వాత బందు చేస్తానని నా వాహనాన్ని కడగడానికి బదులుగా తూడ్చు కోవడానికి ,ఇష్టపడతానని చెత్త డబ్బాలో తప్ప మరెక్కడా చెత్తను వేయనని,నేను ఆహారాన్ని వృధా చేయకుండా ఉంటానని, స్థానిక ఆహార పదార్థాలను తింటూ ప్యాకేజ్ ఫుల్ వీలైనంత తక్కువగా తీసుకుంటానని,షాపింగ్ చేసేటప్పుడు నేను ఎల్లప్పుడూ బట్టల సంచి క్లాత్ బ్యాగ్ ను తీసుకువెళ్తానని, మరియు ప్లాస్టిక్ సంచులను ఉపయోగించు కుంటానని, మొక్కలను నాటి చెట్లను సంరక్షిస్తానని,ఈ పద్ధతులన్నీ నా చుట్టుపక్కల వారికి నేర్పుతానని,ప్ర తిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగం డాక్టర్ లక్ష్మీనారాయణ, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, గీతా, శారద,డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, డి డి ఎం సోమిత్,రాజ్ కుమార్, కంప్యూటర్ అరుణ్, నీలిమ శ్వేత,సూపరింటెండెంట్ వాణి, జూనియర్అసిస్టెంట్లు,సీనియర్ అసిస్టెంట్లు, డిపిఎం నీలోహన ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొమ్ముగూడెం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ

**- శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 3,( నిజం న్యూస్) మానుకోట జిల్లా లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెఫర్డ్, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యురు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ లయన్ ధరావత్ రెడ్డి నాయక్, తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లావుడియా మనోహర్ చౌహన్, ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లావుడియా మనోహర్ చౌహన్ మాట్లాడుతూ, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ వారు కొమ్ముగూడెం, లక్ష్మీపురం గ్రామం నందు ఉచిత కంటి శిబిరం నిర్వహించడం చాలా సంతోషం అని అన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలలో పేదలకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయడం, పేదవారికి, ముసలివారికి కంటిని ప్రసాదించడం చాలా గొప్ప పని అని పేర్కొన్నారు. శ్రీ సత్య లయన్ చారిటబుల్ కమిటీ హాస్పిటల్ వారు ప్రసాదించడం,మహబూబాబాద్ జిల్లాలో అన్ని ప్రాంతాలలో క్యాంపులు నిర్వహించి, ఉచితంగా ఆపరేషన్లు చేయడం చాలామందికి కంటి చూపును ప్రసాదించి, జీవితంలో మరోసారి చూపులు ప్రసాదిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా కొమ్ముగూడెం, లక్ష్మీపురంలో ఉన్న గ్రామ ప్రజలకు కంటి వైద్య శిబిరంలో 150 మంది వైద్యపరీక్షలుచేయించుకున్నారు. పేదవారికి చూపుని ప్రసాదిస్తున్న శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ యజమానియానికి ధన్యవాదాలు అని అన్నారు.కొమ్ముగూడెం, లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాల నందు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు.ఈ ఉచిత కంటి పరీక్ష శిభిరం, న్యూట్రిషన్ కిడ్స్ పంపిణీ కార్యక్రమంలో శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యురు సురేష్, మేనేజింగ్ డైరెక్టర్, సెక్రటరీ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లావుడియా మనోహర్ చౌహన్, మండల పరిషత్ ప్రాథమిక పఠశాలప్రధానోపాధ్యాయురాలు.శివలక్ష్మి,ఉపాధ్యాయులు,కొమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, అక్షర ఫౌండేషన్ చైర్మన్ సోమ రవి, అంగన్వాడీ టీచర్ సంగీత, హాస్పిటల్ మేనేజర్ ధరావత్ బాలునాయక్, నేత్ర వైద్య సహాయకులు బానోత్ లక్ష్మణ్, అంగోత్ అఖిల్, పి ఆర్ ఓ మోహన్ నాయక్, సూపర్వైజర్ వంకుడోత్ రమేష్ పవర్, ఆపరేషన్ థియేటర్ సహాయకులు జాటోత్ రాజశేఖర్, వెన్నెల, అనసూయ, కొమ్ముగూడెం యూత్ సభ్యులు మాలిక్, వెంకన్న, దేవేందర్, దేవ్ సింగ్, భీమా, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామ సిబ్బంది స్వామి, పున్నెం శ్రీరాములు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి



గూడూరు ప్రతినిధి డిసెంబర్ 03 (నిజం చెబుతాం) గూడూరు గ్రామపంచాయతి పరిదిలోని చంద్రుగూడేం నివాసి అయిన కాంగ్రెస్ నాయకుడు మహ్మద్.రహీం నానమ్మ లతీభ బి ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబానికి క్వింట బియ్యం ఆర్థిక సాయం అందజేసిన గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మరియు మహమ్మద్ లతీబా బి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన వారి కుటుంబానికి అండదండలుగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన లిగూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న కోరే కుమార్ స్వామి టౌన్ ప్రధాన కార్యదర్శి దోమ ఉపేందర్ పత్తి వెంకన్న గోనే శోభన్ బాబు దోమ సతీష్ మహమ్మద్ సలీం నబి సాబ్ కుండె కిషన్ మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ గోపగాని యాదగిరి మండల మల్లేష్ గళ్ళ చంటి బండారి యుగంధర్ గౌడుగు మునేష్ వాంకుడోత్ చందు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన పృథ్వి యూత్



గూడూరు ప్రతినిధి నవంబర్ గూడూరు మండలం బ్రాహ్మణ పెల్లి గ్రామపంచాయతీ లో పృధ్వి యూత్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల క్రితం హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన అలువాల రాంబాబు మరియు రంగు, రవి వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబానికి 5000 రూపాయిలు సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పృధ్వి యూత్ సభ్యులు ముత్యం శ్రీనివాస్ గోపగాని అశోక్ పుల్లూరి రాజు బత్తుల రమేష్ కొయ్యటి సుధాకర్ చిట్టిమల్ల ప్రవీణ్ చంద్రశేఖర్ అనిల్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ స్నేహితునికి ఆర్థికసాయం



మిడ్జిల్ డిసెంబర్ 03( నిజంచెపుతాం )మిడ్జిల్ మండల కేంద్రంలో మిడ్జిల్ నర్ల శ్రీశైలం బైక్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు గాయాలు అయినఈవిషయంతెలుసుకున్న జైశ్రీరామ్ యూత్ సభ్యులు పరామర్శించి తమవంతు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందించినారు రమేష్ శివ చెన్నయ్య చేతన్యకుమార్ శ్రీను కర్ణాకర్ హరి నరేష్ జైశ్రీరామ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు అండగా ప్రభుత్వం...

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03 (నిజం చెపుతాం)మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరయ్యారు. డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి రూ.4 వేల పెన్షన్ అందుతుందని, త్వరలోనే పెన్షన్ సాయాన్ని రూ. 6 వేలకు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని చెప్పారు. వనపర్తి జిల్లాలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా మెడికల్ కాలేజీ సమీపంలో 1000 చదరపు గజాలలో షెల్టర్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కలెక్టర్ ద్వారా అనుమతులు జారీ చేయించడం జరిగిందన్నారు.త్వరలోనే జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని, జిల్లాలో మెగా జాబ్ మేళా, రుణ మేళా నిర్వహించడం జరుగుతుందని వాటిని కూడా దివ్యాంగుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగులు వ్యాపారం పెట్టుకోవాలనుకుని, బ్యాంకు లోన్ కోసం ప్రయత్నించేవారు తమ దరఖాస్తులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెచ్చిస్తే సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు అన్ని విధాలా సాయం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. రెండు కాళ్లు లేకపోయినా దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహించిన జైపాల్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వనపర్తి నియోజకవర్గానికి చెందిన ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇల్లు లబ్ది చేకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికే తప్ప మనసుకు కాదని, ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని చెప్పారు. ప్రతి ఒక్కరు దివ్యంగులను గౌరవించాలని సూచించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 22 మంది దివ్యాంగులకు 80 శాతం సబ్సిడీతో లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే సంవత్సరం మరింత మందికి రుణాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. వ్యాపారవేత్తలుగా ఎదగాలనుకునే దివ్యాంగులకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. డిసెంబర్ 4 వ తేదీ నుంచి కలెక్టరేట్లో మూడు రోజులపాటు అలింకో అనే సంస్థ ద్వారా ఉచితంగా దివ్యాంగుల ఉపకరణాలను పంపిణీ చేసేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఓఈ సందర్భంగా ఇటీవల దివ్యాంగులకు ఆటల



పోటీలు నిర్వహించగా, అందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడంతో పాటు సత్కారం చేయడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ లక్ష్మమ్మ, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, డిఆర్డిఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంక్షేమ శాఖ సిబ్బంది అరుంధతి, రాంబాబు, భాస్కర్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి

**- ఎమ్మెల్యే మెగా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వతంత్ర సమరయోధుడు భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం స్వాతంత్ర్య ఉద్యమంలో వివిధ రంగాల్లో ఆయన చేసిన సేవ ఆయన పేరును గణనీయంగా పెంచింది. అతను అక్టోబర్




1934లో భారత జాతీయ కాంగ్రెస్ యొక్క బొంబాయి సమావేశానికి అధ్యక్షత వహించాడు. ఏప్రిల్ 1939లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి సుభాష్ చంద్రబోస్ రాజీనామా చేసిన తరువాత, అతను అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మరియు వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మున్సిపల్ కౌన్సిలర్స్ బ్రహ్మం చారి చీర్ల సత్యం సాగర్ నక్క రాములు జయసుధ మధు గౌడ్ పాషా నాయక్ వినోద్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ గోపాల్ పేట్ మండల ఇన్చార్జి సత్యశీల రెడ్డి ఎండి రహీం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## పారిశుద్ధ కార్మికులకు సన్మానం...ఎమ్మెల్యే మెగా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03 (నిజం చెపుతాం)పారిశుధ్య కార్మికులు వనపర్తి జిల్లాను అద్దంలా శుభ్రంగా ఉంచారు.పారిశుధ్య కార్మికులను సన్మానం చేస్తే భగవంతునికి సన్మానం చేసినట్లే - స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి.ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం మున్సిపాలిటీ దినోత్సవంగా జరుపుకోవడం జరిగింది. స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మున్సిపాలిటీ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఫంక్షన్ హాల్లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులు, వాటర్ మెన్, ఎలక్ట్రిసిటీ పని చేసే వారిని శాలువాలతో సన్మానం చేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు ఏకరూప దుస్తులు, మెప్మా మహిళా సంఘాల సభ్యులు 20 సంఘాలకు రూ. 2 కోట్ల 30 లక్షల యాభై వేల రూపాయల బ్యాంక్ లింకేజీ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది బాగా పనిచేసి వనపర్తి జిల్లాను అద్దం లాగ పరిశుభ్రంగా తీర్చిదిద్దారు అని కొనియాడారు. వనపర్తి పట్టణంలోని 33 వార్డుల్లో దాదాపు లక్ష మందికి దోమలు కుట్టకుండా వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ సిబ్బంది తమ పారిశుధ్య కార్యక్రమాల ద్వారా కాపాడుతున్నారని తెలియజేశారు. తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి ఉదయాన్నే వార్డులను శుభ్రం చేస్తారని ప్రజలకు వాటర్మెన్లు ప్రజలకు అవసరమైన తాగునీటినీ సరఫరా చేస్తారని అందుకే వారిని సన్మానం చేయడం అంటే భగవంతుని సన్మానం చేయడమే అని పేర్కొన్నారు.సరిగ్గా ఇదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల లెక్కింపులో 92 లక్షల ఓట్లు వేసి అధికారం కట్టబెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి వివరించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతకు ముందు డిసెంబర్ 3న తెలంగాణా ఉద్యమకారుడు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాన్ని రగలించి ముందుకు తీసుకువెళ్లడంలో శ్రీకాంత చారి ఘనకీర్తిని సాధించాడని కొనియాడారు.జిల్లా కలెక్టర్



ఆదర్శ్ సురభి, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, వైస్ చైర్మన్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇతర అధికారులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంగారు వ్యాపారి హత్య కేసును ఛేదించిన పోలీసులు

**- ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03 (నిజం చెపుతాం)పథకం ప్రకారం వ్యాపారి హత్య.70లక్షలు స్వాధీనం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.వ్యాపారంలో నష్టం వచ్చిందని ఆ అప్పుల నుండి బయట పడడానికి తనను నమ్మిన బంగారు వ్యాపారి దగ్గరున్న సొమ్మును కాజేసి నిండు ప్రాణాలు తీసి కటకటాల పాలయ్యారు కొందరు ప్రబుద్ధులు.మంగళవారం రోజు సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు వ్యాపారి హత్య కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వివరాలు వెల్లడించారు.ఈ హత్య కేసులో నిందితులుఎ-1: దీపక్ మాలి తండ్రి షోహన్ లాల్ మాలి, వయస్సు 24 సం.లు, కులం: మార్వాడి, వృత్తి : బంగారు వ్యాపారం, గ్రామం గురబచ్చరాజ్ గ్రామం, చంద్రావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాలీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం %డ% మండలం, నాగర్ కర్నూల్ జిల్లా.ఎ-2: రమేష్ మాలి తండ్రి షోహన్ లాల్ మాలి, వయస్సు: 22 సం.లు, కులం: మార్వాడి, వృత్తి : బంగారు వ్యాపారం, గ్రామం దవస్టియోకా బస్ గురబచ్చరాజ్ గ్రామం, చండావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాలీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం %డ% మండలం, నాగర్ కర్నూల్ జిల్లా,%ూా%-3: జగదీష్ భార్వాడ్ తండ్రి బైరారం, వయస్సు: 26 సం.లు, కులం: %ూజ%-మేఘ్వాల్, వృత్తి: విద్యార్థి గ్రామం వృత్తి విద్యార్థి మేఘ్వల్కో బస్, హిరవాస్ గ్రామం, గుడరాం సింగ్ మండలం, సోజత్ తాలూకా, పాలీ %ూా%-4: ముఖేష్ మేఘ్వాల్ 5/0 ఉమరాం, వయస్సు: 27 సం.లు, కులం: %ూజ%- మేఘ్వాల్, వృత్తి : పెయింటర్, గ్రామం మలియోంక బస్, గురబచ్చరాజ్ గ్రామం, చండవల్ మండలం, సోజత్ తాలూకా, పాలీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం,రాజస్థాన్ కు చెందిన దీపక్ అనే వ్యక్తి నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో ధనలక్ష్మి నగల దుకాణం నిర్వహిస్తున్నాడు. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన శేషు బంగారు, వెండితో తయారు చేసిన నగలను నాగర్ కర్నూలు, బిజినపల్లీ, ఇతర సమీప ప్రాంతాల్లోని దుకాణాలకు సరఫరా చేసి నగదును తీసుకెళ్ళేవాడు. అతని దగ్గరనే బంగారు ఆభరణాలను తీసుకునేవాడు అయితే రాజస్తాన్ రాష్ట్రానికి చెందినా దీపక్ వ్యాపారంలో నష్టం వచ్చి అప్పులు చేసి, ఆర్థిక ఇబ్బందుల కలిగినందున, తన షాపు కు రేగులేర్ గా వచ్చే బంగారు వ్యాపారి శేషు వచ్చినప్పుడు అతనితో



ఎక్కువ బంగారం మరియు డబ్బులు ఉన్నది. చూసి ఎలాగైనా తను చేసిన అప్పులు తీర్చాలనే ఉద్దేశంతో శేషును తుదిముట్టించి అట్టి బంగారు మరియు డబ్బులను దోచుకోవాలనే ఉద్దేశంతో రాజస్తాన్ లో వున్న తన తమ్ముడు రమేష్ కు ఫోన్ చేసి తన పథకం గురించి చెప్పిగా అతను ఒప్పుకొని అట్టి విషయం నిందితులు జగదీశ్ మరియు ముకేష్ లకు చెప్పగా వారు కూడా ఒప్పుకునారు. పతకం ప్రకారం తేది 21.11.2024 రోజు రమేష్ తన తో పాటు నిందితులు జగదీశ్ మరియు ముకేష్ లను జైపూర్ నుండి హైదరాబాద్ కు దీపక్ బుక్ చేసిన ఫ్లైట్ లో వచ్చి జడచెర్ల వద్ద ఉండగా, వారిని తీసుకొనిరావటానికి వెళుచున్న దీపక్ కు శేషు, ఫోన్ చేసి నాకు ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తే నేను మహబుబ్ నగర్ వెళ్ళాలని చెప్పగా, దీపక్ తన బొలెరో లో రాజస్తాన్ నుండి వచ్చిన ఆ ముగ్గురిని జడ్చర్ల నుండి బూత్పూర్ మీదుగా బిజినేపల్లికి వస్తూ పథకం ప్రకారం వారిముగ్గురిని మంగనూర్ గ్రామంలో ఆంజనేయస్వామి గుడివద్ద దింపేసి, బిజినేపల్లికి వచ్చి మద్యాహ్నం అందాజా 2:30 గంటలప్పుడు తన షాప్ కు వచ్చిన బంగారు వ్యాపారి శేషుకి తను ఇవ్వవలిసిన పాత బాకి డబ్బులు రూ.6,50,000/- ఇచ్చి మహబూబ్ నాగర్ కు వెల్లుతున్నానని చెప్పిన శేషును పథకం ప్రకారం నేను కూడా మహబూబ్ నాగర్ కు వస్తున్నానని శేషు ను తన బొలెరో లో ఎక్కించు కొని బూత్పూర్ వైపు వెల్లుచూ ఇదివరకే మంగనూర్ లో ఉన్న ఆ ముగ్గురిని తన కారులో ఎక్కించుకొని కొద్ది దూరం వెళ్ళిన తరువాత నిందితుడు జగదీశ్



మరియు రమేష్ లు కలిసి, శేషును చేతులతో గట్టిగా అతను స్పృహ కోలుపోగా శేషు చేతిలో ఉన్న ఫోన్ ను తీసుకొని హైవే పై వెళ్ళుచు నీల్లున్న వాగులోకి విసిరేసి ఎవరులేని ప్రాంతం కొరకు వెతుకుచూ చిన్నంబవి మండలం వెలగొండ గ్రామ సమీపంలో స్పృహలోకి వచ్చిన శేషును ఆ నలుగురు కలిసి అక్కడే అదే బొలెరో లో తువాలతో ముక్కు నోరు మూసి ఉపిరి ఆడకుండా చేసి చంపి బీటీ రోడ్ ప్రక్కన గుంతలో పడవేసి మృతుని బంగారు ఆభరణాలు మరియు నగదు దోచుకేల్లిచూ సాక్షం ఉండకూడదని అతని ఖాలీ బ్యాగ్ లో శేషు వస్తువులు బట్టలు పెట్టి బుద్దారం గండి చెరువులో పడవేసి వెల్లినామని నిందితులు నలుగురు వారు చేసిన నేరం ఒప్పుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణ, సిసిఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సి సి ఎస్ ఎస్సైలు, రామరాజు,వేణు తిరుపతి రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్,వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అబినధించారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పి, రాందాస్ తేజవాత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు. వనపర్తి సీఐ, కృష్ణ, సిసిఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సి సి ఎస్ ఎస్సైలు, రామరాజు,వేణు తిరుపతి రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్,వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్, పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన డా.డప్పు స్వామి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03 (నిజం చెపుతాం) అరుదుగా దొరికే ఎ -వి ఈ నెగటివ్ గర్భిణీ స్త్రీ కి అందచేసిన ఫౌండేషన్.రక్తదానం -మహాదానం. డాక్టర్ డప్పు స్వామి.వనపర్తి జిల్లా రేవల్లి మండలానికి చెందిన కావ్య వనపర్తి ఏరియా హాస్పిటల్ లో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా ఆమెకు అరుదుగా దొరికే ఎ-విఈ నెగటివ్ బ్లడ్ అందుబాటులో పెట్టుకోండి అని డాక్టర్స్ నిర్ధారించడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ అని ఆశ్రయించడంతో డాక్టర్ డప్పు స్వామి మైలారం మాజీ సర్పంచ్ గారు మానవత్వం తో స్పందించి 15వ సారి బ్లడ్ డొనేషన్ చేశారు. స్వామి గారు మాట్లాడుతూ ఆరోగ్యావంతమైన యువతీ యువకులు ప్రతి 3నెలలకు ఒకసారి బ్లడ్ డొనేషన్ చేయాలనీ తెలిపారు.యువశక్తి ఫౌండేషన్ మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు



## నూతన కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు

### - వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి


...ildings – Administrative sanction for an amount of Rs.972.00 Crores (i.e. @ e... ...81.00 Crores) towards construction of 10+2 Court Complexes including Fam... ...ourt and POCSO Court under Nyaya Nirman Plan in Twelve (12) Districts – Ord... Issued.

LAW (LA, LA&J-HOME-COURTS.A1) DEPARTMENT

...O.Rt.No.597 Dated:14-11-20...

1. From the Registrar General, High Court for the State of Telangana ... Hyderabad, Letter ROC No.141/2020-DII(B), dated:22-11-202...
2. G.O. Rt. No. 368, Law (Courts.A) Department, dated:22.08.2023.

$$$

...DER:

The Registrar General, Hon'ble High Court for the State of Telagnana ...yderabad, in the letter read above, has requested the Government to acc... ...dministrative sanction of an amount of Rs.1053 Crores towards construction ...0+2 Courts Complex including Family Court and POCSO Court in 13 Districts ...ancherial, Nirmal, Rajanna Sircilla, Peddapally, Mahabubnagar, Jogulan... ...adwal, Wanaparthy, Yadadri Bhuvanagiri, Jayashankar Bhupalapally, Mulu... ...angaon, Vikarabad, Karimnagar under Nyaya Nirman Plan.

Accordingly Government have accorded administrative sanction for ...mount of Rs. 81.00 Crores for construction of 10+2 Court Complex includ... ...amily Court and POCSO Court at Karimnagar vide reference 2nd read above.

Government after careful examination of the proposal, hereby acc... ...dministrative sanction for an amount of Rs.972.00 Crores (i.e. @ each Rs.81... ...rores) towards construction of 10+2 Court Complexes including Family Court ...OCSO Court under Nyaya Nirman Plan in Twelve (12) Districts viz., Manche... ...irmal, Rajanna Sircilla, Peddapally, Mahabubnagar, Jogulamba Gad... ...anaparthy, Yadadri Bhuvanagiri, Jayashankar Bhupalapally, Mulugu, Jang... ...ikarabad under Nyaya Nirman Plan under the Head of Account 4059-60-051-... ...H(40)-530-531, in addition to the amount shown in B.E. provision during ...nancial year 2024-25, under Centrally Sponsored Scheme according to which ...unding pattern is 60:40 (Central and State) from the S.N.A Account.

The Registrar General, Hon'ble High Court for the State of Telang... ...yderabad, shall take further necessary action in the matter.

This order issues with the concurrence of Finance (EBS-VI) Department, ...heir U.O.No.1781090/118/A2/EBS.VI/2022, dated: 13-12-2022.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

R.THIRUPATHI
SECRETARY TO GOVERNMENT
LEGAL AFFAIRS, LEGISLATIVE AFFAIRS & JUST...

...o
...he Registrar General, Hon'ble High Court for the State of Telangana, Hyderaba...
...he Principal District Judge, (Mancherial, Nirmal, Rajanna Sircilla, Peddap...
...ahabubnagar, Jogulamba Gadwal, Wanaparthy, Yadadri Bhuvanagiri, Jayasha...
...hupalapally, Mulugu, Jangaon, Vikarabad)
...he Engineer-in-Chief (R&B), Buildings & National Highways,
Erramanzil, Hyderabad.
...he Pay & Accounts Officer, Hyderabad.
...he District Treasury Officer (Mancherial, Nirmal, Rajanna Sircilla, Peddap...



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కోర్టు, ఫ్యామిలీ కోర్ట్, ఫోక్సో కోర్ట్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి అనుమతులు జారీ చేసిన ప్రభుత్వం.జీవో నెంబర్ 597 ప్రకారం అనుమతులు జారీ.రూ. 81 కోట్లు మంజూరి.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.దినదినా అభివృద్ధి చెందుతున్న వనపర్తి కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది.నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి నిరంతర కృషి చేస్తున్నారని మరోసారి నిరూపితమైనది.81 కోట్ల రూపాయలతో ఈ కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణాలను పూర్తి చేయడం ద్వారా వనపర్తి జిల్లా కేంద్రంలో అన్ని కోర్టులకు ప్రత్యేక భవనవసతి కల్పించినట్లు అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణానికి కృషిచేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహకి,జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## మలిదశ అమరుడు శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి సందర్భంగా వెల్దండలో ఘననివాళి...

వెల్దండ డిసెంబర్ 3:(నిజం చెపుతాం)తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, శ్రీకాంత్ చారి తొలి ప్రాణ త్యాగమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని తెలిపారు. రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్రీకాంత్ చారి అని అన్నారు. అలాంటి త్యాగమూర్తి కి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం, మండల నాయకులు ప్రసాద్, శ్రీనివాస్, ఆర్కే గౌడ్ హనుమంతు,



గంగాధర్, నారాయణ, శేఖర్, రవి, సైదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిపై గ్రామ గ్రామాన ప్రజాపాలనపై..ప్రజలకు వివరణ



చర్ల డిసెంబర్ 3 (నిజం న్యూస్ ) కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చి సంవత్సరం ఐన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6హామీలు నెరవేర్చిన సందర్భంగా ఊరు ఊరు ప్రజాపాలన గురుంచి కళాకారుల మండలి ఆధ్వర్యంలో పాటల రూపంలో ఊరు ఊరు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి గురుంచి విస్తుత పరియటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కరెడ్డి రైతు కిసాన్ అధ్యక్షులు ఇందల బుచ్చిబాబు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షు రాలు మడకం పద్మజ ఆవుల పుల్లారావు సల్మాన్ కోడిరెక్కల వెంకట్. ఇర్ప శ్రీను పటేల్ వెంకటేశ్వర్లు.రామారావు సింతయ్య సురేష్.మరియు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత.... కొమ్మ గోని శ్రీనివాస్ గౌడ్.

వెల్దండ డిసెంబర్ 3:(నిజం చెపుతాం)వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో ఇటీవల కుమ్మరి అంజమ్మ మృతి చెందారు. ఈ విషయానికి స్పందిస్తూ సహృదయంతో కొమ్ముగోని శ్రీనివాస్ గౌడ్ 50 కేజీల బియ్యం మృతిరాలి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంకేశ్వరం వీరారెడ్డి, కొమ్ముగోని శేఖర్ గౌడ్, గంగాపురం కృష్ణయ్య, గంగపురం కృష్ణ, గంగాపురం శ్రీశైలం, గంగాపురం అర్జునయ్య, గంగాపురం నాగరాజు తదితరులు ఉన్నారు.




## తొలి అమరుడు శ్రీకాంతా చారికి ఘన నివాళి

గోపల్పేట్ మండల రిపోర్టర్ తేదీ 3 డిసెంబర్ (నిజం చెబుతాం)మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెతున్న సాగుతున్న తరుణంలో హైద్రాబాద్ లోని ఎల్.బి నగర్ చౌరస్తాలో స్వరాష్ట్ర సాధనకై పెట్రోల్ పోసుకొని అగ్నికి ఆహుతైన తొలి అమరడు శ్రీకాంత్ చారి 15 వ వర్ధంతి సందర్భంగా నేడు గోపాలపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, మౌనం పాటించి బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళ్లర్పించారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలరాజు,మాజీ కో ఆప్షన్ మతీన్,బీఆర్ ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ చెన్నారం రాజు,రైతు బంధు గ్రామ అధ్యక్షులు మణ్యం నాయక్,రాజేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కాశినాథ్, వడ్డె గోపాల్,సురేందర్, శరత్ బాబు, ఎద్దుల గోపాల్, బ్రహ్మాచారి, మిట్టకడపల యాదగిరి,మన్సూర్,శ్రీకాంత్,బోడి శ్రీను, లక్ష్మయ్య, వెంకటరాములు,వెంకటేష్, కుర్మయ్య, బాలయ్య, బక్కన్న తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ్ ముక్తి భారత్‌కు ఎయిడ్ సంస్థ మద్దతు

### - -డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు
### - హాస్పటల్ సూపర్డెంట్ సునీల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వంద పడకల ఆసుపత్రిలో సూపర్డెంట్ సునీల్ ఆధ్వర్యంలో వివాహ్ ముక్తి భారత్ కార్యక్రమం నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బాల్య వివాహ రహిత భారతదేశాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించిన నేపథ్యంలో పాలివివాహాలకు వ్యతిరేకంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ సంస్థ ర్యాలీలు ప్రతిజ్ఞ కార్యక్రమాలు అవగాహన సదస్సులు జిల్లా యంత్రాంగం తో పాటు నిర్వహిస్తోంది బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బాల్ వివాహముత్ భారత్ ప్రచారాన్ని నిన్న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రారంభించిన విషయం విధితమే అదే సమయంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కూడా జిల్లా స్థాయి అధికారులతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా 400కు పైగా జిల్లాల్లో పనిచేస్తున్న 250 కి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ ఎన్జీవోల పార్ట్నర్లు జాతీయ నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కూటమిలో ఎయిడ్ సంస్థ భాగస్వామిగా ఉంది బాల్యవివాహాలను నిర్మూలించడానికి




మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి నవంబర్ 27న బాల్ వివాహముక్తుభారత్ ప్రచారాన్ని ప్రారంభించిన విషయం తెలిసింది దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు పాఠశాలల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారని ఈ ప్రచారం ఒక్కరోజే 25 కోట్ల మంది చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా బాలివివాహాల గురించి సులభంగా తెలియజేయడానికి ఒక జాతీయ పోర్టల్ ను కూడా ఆవిష్కరించడం జరిగింది ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 గ్రామాలలో బుధవారం రాత్రి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మహిళలు స్థానిక అధికారులు యూత్ అంతా కలిసి క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారని ఇది జిల్లా వ్యాప్తంగా జరగాలని అప్పుడే బాల్యవివాహరహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను మనం చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు బాల్య వివాహరహిత భారతదేశం అనే ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చినందున ప్రతి ఒక్కరూ కూడా ఇందులో భాగస్వాములు అయి మద్దతు తెలపాలని ఎవరైనా బాలివివాహం చేస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు లేదా డయల్ 100 కు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు బాల్య వివాహం చేయడం అనేది శిక్షారమైన నేరం కాబట్టి ఇకపై ఏ ఆడపిల్ల కూడా మూగబోదని ప్రతి బిడ్డకు సరైన బాల్యాన్ని అందించేందుకు తమ శక్తి మేరకు కృషి చేస్తామని భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు.హాస్టల్ స్కూల్స్ ఇంచార్జ్ నాగజ్యోతి గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్ కోట సునీల్ స్వాతి కంటి డాక్టర్ సంజీవరావు హాస్పిటల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు

గోపాల్పేట మండల రిపోర్టర్ తేదీ 3 డిసెంబర్ (నిజం చెబుతాం)పిఎం. శ్రీ .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్పేట ప్రధానోపాధ్యాయుడు రమాకాంత్ మరియు మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో నేడు డిసెంబర్ మూడో తేదీన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులైన విద్యార్థినీ విద్యార్థులకు వివిధ ఆటపాటలలోబహుమతి ప్రధానం అందించడం జరిగింది. సాధారణ వ్యక్తుల కంటే దివ్యాంగులలో ప్రత్యేకమైన శక్తియుక్తులు ఉంటాయని వారిని ప్రోత్సహించడం మనందరి కర్తవ్యం అని మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ గారు ఈ సందర్భంగా సమాజానికి ఉద్బోధ చేశారు. మండల నోడల్ అధికారి రమాకాంత్ మాట్లాడుతూ సాధారణ వ్యక్తులకు దివ్యాంగులు ఏమాత్రం తీసు పోరని అలాంటి వారిని ప్రేమించి, సేవించాలని, వారికి తోడ్పడితే వారు కూడా చరిత్రను సృష్టించగలరని, అలాంటి ప్రత్యేకతలు వారు కలిగి ఉంటారని, దృష్టి లేని వారు బ్రెయిలీ లిపి ఆధారంగా అభివృద్ధి సాధించగలరని, స్టీఫెన్ హాకింగ్ వంటి దివ్యాంగుడు సైతం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాడని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. దివ్యాంగబాల బాలికలకు ఆటపాటలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయనైనది. ఐ ఈ డి ఆర్ పి కృష్ణ పై కార్యక్రమాన్ని నిర్వహించి, కార్యక్రమానికి వందన సమర్పణ తెలియజేయడం జరిగింది. విద్యార్థులకు ఈ సందర్భంగా భోజన వసతి కూడా ఏర్పాటు చేయడం జరిగింది.




## మణుగూరు మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలు

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
### - కోలాటాలతో ఎమ్మెల్యే పాయం కి ఘన స్వాగతం
### - పలికిన మహిళా సంఘాల నాయకులు, మహిళా సోదరీమణులు
### - తెలంగాణ చౌరస్తా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి మహిళ నాయకులు మహిళా సోదరీమణులు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు, అనంతరం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పట్టణ స్వయం సహాయక సంఘాలకు(15 సంఘాలకు) 2,000000 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు, అనంతరం మహిళా నాయకులు మహిళా సోదరీమణులు విద్యార్థులు విద్యార్థులతో తెలంగాణ చౌరస్తా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీలో పాల్గొన్నారు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించిన మున్సిపాలిటీ వారికి ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళ సోదరీమణులకు విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసి మణుగూరు పరిధిలోని మున్సిపాలిటీలో ఈ మధ్యనే అనేక అభివృద్ధి పనులకు 17 కోట్లు మంజూరు చేశామని మున్సిపాలిటీ పరిధిలోని కట్టు వాగు పూడిక పనులను పూర్తి చేశామని దానివల్ల శాశ్వతంగా మణుగూరు పట్టణానికి వరద ముంపు ఉండదని, అకాల వర్షాల వలన ముంపుకి గురైన2500 కుటుంబాలకు తక్షణ సాయం కింద 16000 రూపాయలు ఆర్థిక సాయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందని వరదల వల్ల మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని 24 గంటలులో అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి చెందిందని ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు ఎమ్మార్వో రాఘవ




రెడ్డి,మణుగూరు మున్సిపల్ కమిషనర్ యాదగిరి గౌడ్ ఏ ఈ సత్యనారాయణ టీపీస్ భాస్కర్ రాజశేఖర్ రెడ్డి మాధవి,మహిళా సంఘాల నాయకులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి...



వెల్దండ డిసెంబర్ 3: (నిజం చెపుతాం)వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన వేముల లక్ష్మమ్మ %ఎ/శీ% వేముల లక్ష్మయ్య గౌడ్ సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్ ఓ సి మంజూరు అయినా 2,50,000 /- చెక్కును ఈ రోజూ హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ,వేముల కృష్ణయ్య గౌడ్, వేముల ఆంజనేయులు గౌడ్, అనిల్ కుమార్, వెంకటేష్, కాటిక మహేష్, కేశమళ్ళ మహేష్, కొప్పుల జగన్ తదితరులు వున్నారు.

## ఎలాంటి షరత్తు లేకుండా... ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

### - ప్రతి గ్రామానికి సీసీఐ కేంద్రాలు.. ఏర్పాటుచేయాలి..
### - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీనాయకులు ముసలి సతీష్..

చర్ల డిసెంబర్ 3 (నిజం న్యూస్) ఎలాంటి శరత్తులు ప్రభుత్వం రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ కేరళ దుమ్మగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితోపడిన వర్షాలకు పొల్లాల్లో. రోడ్లపై ఉన్న ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని తడిసిన ధాన్యాన్ని పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని గిట్టుబాటూధరలు కల్పించాలని అన్నారు.ఆరు కాలం కష్టపడి పెట్టుబడులు పెట్టి ఆలు పుస్తకాలు తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చి పంటలు పండిస్తే అకాల వర్షాలతో ధాన్యం మొత్తం తడిసిపోయిందని ఆ తడిసిన ధాన్యాన్ని ఎవరు కొనుగోలు చేయడం లేదని తడిసిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రతి గ్రామానికి సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సన్నాలకు బోనస్సులు ఇవ్వాలని రెండు లక్షల రుణమాఫీ రద్దు చేయాలని ఆయన అన్నారు. పూర్తిగా ఏజెన్సీ మండలమైన చర్లలో సిసిఐ కేంద్రాలు లేకపోవడం వల్ల మధ్యవర్తులు తక్కువ రేటుకుకొంటూన్నారని బయట ఎక్కువ రేటుకు అమ్ముతూ రైతులని మోసం చేస్తున్నారని ఆ మోసాలను కూడా అరికట్టాలని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని సీసీఐ కేంద్రాలు



ఏర్పాటు చేసి ప్రభుత్వమే తడిసిన పంటను పండించిన పంటను కొనుగోలు చేసే విధంగా చేయాలని లేనిచోదశలో వారి ఆందోళన చేయాల్సి వస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్పురం జిల్లా నాయకులు గొంది ముయ్యన్న రైతులు గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

# వసుధ సేవలు శ్లాఘనీయం

## - ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఎం రామకృష్ణ



భద్రాచలం డిసెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఏజెన్సీలో వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందుతున్న రోగులకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ అన్నారు. భద్రాచలంలో మంగళవారం ముగ్గురు డయాలసిస్ రోగులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతతో రూ. పదివేల చొప్పున చెక్కులను డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూష లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో అత్యధికంగా నిరుపేద వర్గాలే నివసిస్తున్నాయని వారికి ఆపద సమయంలో మేమున్నామంటూ వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేయడం ముదావహం అన్నారు. విపత్కర సమయంతో పాటు విద్యా వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మర్చిపోలేమన్నారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు తన్నుఎంతగానోఆకట్టుకున్నాయని, వసుధ ఫౌండేషన్ చూపిన బాటలో తాను నడుస్తానని పేర్కొన్నారు. డయాలసిస్ తో బాధపడుతున్న ముగ్గురు రోగులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ను ఆర్థిక సహాయం అందించాలని కోరారు . ఇందుకు సానుకూలంగా స్పందించిన వెంకటరామరాజు డయాలసిస్ రోగులకు ఆర్థిక సాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు కు కు సూచించారు. ఈ క్రమంలో అశ్వాపురం మండలం మల్లెల మడుగు చెందిన దాసరి బాబు, దుమ్ముగూడెంకు చెందిన మిడియం వెంకటేశ్వర్లు, పాల్వంచ దంతల బోరు కిచెందిన పాయం రాములమ్మకు రూ. పదివేల చొప్పున వసుధ ఫౌండేషన్ అందించిన ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పీవీ సత్యనారాయణ, ఎస్ కే ఏ షరీఫ్ పాల్గొన్నారు.

# సిద్దార్ధ ఓకేషనల్ కళాశాలలో క్యాపింగ్ సెర్మనీ కార్యక్రమం

## - విశిష్ట అతిథులుగా స్థానిక ప్రముఖ వైద్యులు రాజేంద్రప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి



భద్రాచలం డిసెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ప్రముఖవృత్తి విద్యా కళాశాల సిద్దార్థ లో విద్యార్థులు వృత్తి విద్యలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ క్యాపింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులు గా ప్రముఖ వైద్యులు సూర్య హాస్పిటల్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి,వైద్య అనుభవజ్ఞులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొని మొదటిగా ఫ్లోరెన్సెస్ నైటింగేల్ పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్లుమాట్లాడుతూ అతి తక్కువ సమయంలో నైపుణ్యం తో సరైన ఉపాధి పొందడానికి అవకాశాలు ఉన్నాయని అదేవిధంగా ఏజెన్సీ లో విద్యార్థులకు కచ్చితమైన నైపుణ్యాలతో ప్రాక్టికల్ లా ప్రముఖ హాస్పిటల్ లో తర్ఫీదు ను అందించి అనతి కాలంలోనే మంచి పేరుగాంచిన కళాశాల గా"సిద్దార్ధ" కు పేరుందని కళాశాలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు క్యాపింగ్ కార్యక్రమంలో క్యాపింగ్ అందజేసి విద్యార్థులతో నర్సింగ్ ప్రతిజ్ఞ లో డాక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేంద్రప్రసాద్, పవన్ కుమార్ రెడ్డి ,కలశాల అధ్యాపక బృందం, విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నూతన పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం డిసెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్మగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పాఠశాల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో.ఆ సమస్యను అధిగమిస్తూ నేడు విద్యార్థుల సౌకర్యార్థం ఓ నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనము ప్రారంభోత్సవానికి శ్రీకారంచుట్టిన నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు,ఈ కార్యక్రమంలోమండల స్థాయి విద్యాధికారులు,మండల పార్టీ నాయకులు, పోలీస్ అధికారులు, సిబ్బంది మాజీ ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కార్యకర్తలు,విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుప్పట్ల పంపిణీ



భద్రాచలం డిసెంబర్ 3 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : చిన్న పిల్లల ఆశ్రమాలకు ప్రతి ఒక్కరు విధిగా సహాయ సహకారాలు అందించాలని లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు కోరారు. మంగళవారం పట్టణంలోని కారుణ్య చైల్డ్ కేర్ సెంటర్ లో లెన్స్ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రామలింగేశ్వర మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో క్రీడా పరికరాలను అందించమని అదేవిధంగా కారుణ్య చైల్డ్ కేర్ సెంటర్లో శీతాకాలం నేపథ్యంలో చిన్నారులు చలితో ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ కారుణ్య చైల్డ్ కేర్ వంటి బాలల ఆశ్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని భవిష్యత్తులో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఆశ్రమానికి కావాల్సిన సహాయ సహకార అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఉమాశంకర్ నాయుడు లైన్స్ క్లబ్ సభ్యులు నరసింహ చారి తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏమి చేశారని విజయోత్సవాలు జరుపుకుంటున్నారు

## - మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రేఖ కాంతారావు మాట్లాడుతూ ఇస్తావున్నావ్ 2000 కాదు మేము నాలుగు వేలు ఇస్తామని చెప్పి నాలుగు వేలు ఇయ్యనందుకు మోసం చేసినందుకు వృద్ధాప్యంలో ఉన్నటువంటి తల్లిదండ్రులని మోసం చేయడానికి విజయోత్సవాలు నిర్వహించుకుంటా ఉన్నారా? అట్లాగే రైతులకి రెండు పంటలు కాదు మూడు పంటలకు ఇవ్వాలి అని చెప్పేసి ఆనాడు మాట తిప్పి ప్రతిపక్షంలో ఉండి ఈరోజు ఎగనామం పెట్టినందుకు అట్లాగే మహిళా సోదరీమణులకి 2000 5000 ఇస్తానని ఇవ్వనందుకు మోసం చేసినందుకు విజయోత్సవాలు నిర్వహించుకుంటా ఉన్నారా? అట్లాగే చెల్లెళ్లకు స్కూటీలు ఇస్తానన్నారు స్కూటీలు ఇయ్యనందుకు మోసం చేసినందుకు విజయోత్సవాలు నిర్వహించుకుంటా ఉన్నారా నిరుద్యోగులకి డిగ్రీ చేసినటువంటి వారికి 50,000 పీజీ చేసినట్టు వారికి లక్ష రూపాయలు పీహెచ్డీ చేసినందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తారని ఇవ్వనందుకు మోసం చేయడానికి విజయోత్సవాలు నిర్వహించు కుంటా ఉన్నారా? లేకపోతే ఈ విధంగా చెప్పుకుంటా పోతా ఉంటే అనేక మోసాలు అందుకే మోసాలకి 12 మాసాల అయినందుకే మరి మీరు విజయోత్సవాలు నిర్వహించుకుంట ఒక్కసారి ఆలోచించాలి అని చెప్పేసి ప్రజల్ని విజ్ఞప్తి చేస్తా ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలన ప్రజాపాలన పేరుతోనే భయభ్రాంతులకు గురి చేస్తూ ఇచ్చిన వాగ్దానాలు మహాలక్ష్మి పేరుతోనే అట్లాగే అనేక వాగ్దానాలు ఇచ్చి ఈ ఫోర్ ట్వంటీ వాగ్దానాల్లో అమలు చేసిన తీరు ఏది లేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న తీరంగా ఉన్నది ప్రజలందరూ కూడా ఈ నాలుగు సంవత్సరాలు ఎప్పుడు గడిచి పోతాయా మళ్లీ కేసిఆర్ ఎప్పుడొస్తారా చెప్పేది చూస్తా ఉన్నారు హైడ్రా పేరుతోనే కట్టినటువంటి ఇల్లని ఎప్పుడో పర్మిషన్ తీసుకొని చిన్న చిట్కాలు అందరికీ చాలా పేదవాళ్ళు పేద కుటుంబాలు కట్టుకున్నటువంటి భయభ్రాంతులకు గురిచేసి ఒక విధ్వాసాన్ని సృష్టించి ప్రజల్ని ఇబ్బందికరమైనటువంటి పరిస్థితుల్లో నెట్టివేసినందుకు విజయోత్సవాలు నిర్వహించుకుంట ఉన్నారా నేను చెప్తాను నీకు దమ్ము ధైర్యం ఉంటే నీకంత దిల్ ఉంటే మా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని జైల్లో పెట్టండి నీకు దమ్ముంటే చూద్దాం. నీకు దమ్ము ధైర్యం నీ ప్రభుత్వానికి ఉంటే నీకి నీ ప్రభుత్వానికి నీ రేవంత్ రెడ్డికి నీ మంత్రులకి డిప్యూటీ సీఎం ధైర్యం ఉంటేనా ఆనాడు కేసీఆర్ వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేసి గత ప్రభుత్వంలో ఎప్పుడో పివి నర్సిరావు గవర్నమెంట్ పరిస్థితి కేసీఆర్ నాయకత్వంలో ఒక అద్భుతమైనటువంటి ఆలోచన ఒక అద్భుతమైనటువంటి ఆలోచన చేసి గురుకుల వ్యవస్థని మెరుగుపరిచి ప్రతి నియోజకవర్గానికి ప్రతి నియోజకవర్గానికి వెనుకబడిన వర్గాల ప్రతి వర్గానికి మైనార్టీలకు ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు డిగ్రీ వరకు ఏర్పాటు చేస్తే ఆ గురుకులాల నిర్వహణ ఒక పేద కుటుంబం నుండి వచ్చినటువంటి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అయితేనే బాగుంటది సూటబుల్ ఉంటది అని చెప్పేసి ఒక మంచి అధికారిగా సిన్సియర్ ఆఫీసర్గా ఉన్నటువంటి ఆనాడు ఐపిఎస్ అధికారిగా ఉన్నటువంటి ప్రవీణ్ కుమార్ కి బాధ్యతలు అప్పు చెబితే రాష్ట్రంలో అద్భుతంగా తీర్చిదిద్దండి అక్షరాన్ని ఆయుధంగా తీసుకుంటేనే మన బతుకులు మారుతాయి అని చెప్పేసి అంబేద్కర్ చెప్పినట్టుగా అంబేద్కర్ ఆశయాలు కోసం అంబేద్కర్ అన్న మాటకు చదువుకున్నటువంటి వ్యక్తిగా వెనుకబడిన వర్గాల కోసం అసలు గురుకులాల్ని అద్భుతంగా తీర్చిదిద్దండి ఎంత అంటే మామూలు కాదు నటువంటి పరిస్థితుల్లో వెనుకబడిన వర్గాల పిల్లలకి ఇవాళ మాకు ఉండాలి గత సంవత్సరం విదేశీ విద్య కోసం 20 లక్షల రూపాయలు అట్లాగే జ్యోతిరావు పూలే పేరుతోనే ఓసి స్కాలర్షిప్ ఇచ్చి వెనకబడిన పిల్లలకి మళ్ళీ ఒక 20 లక్షల రూపాయలు అట్లాగే ఎస్టిలకు కూడా ఒక 20 లక్షలు అన్ని వర్గాలకు మైనార్టీలకు అందరికీ విదేశీ కోసం కూడా 20 లక్షల రూపాయలు అట్లాగే హిమాలయాల్ని పిల్లలు పోయి మన ధైర్య సాహసాలు ముందుకు తీసుకుపోవాలని తీర్చిదిద్దుతే నీకు చేతగాక అడ్మినిస్ట్రేషన్ చేతగాక దద్దమ్మ తగిసుకుంటూ పాలన చేస్తూ ఏం మాట్లాడతాయో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్రతోని ఇవాళ గురుకులాల పిల్లలకి అనారోగ్యానికి తక్కువ తనానికి నీ దగ్గర ఇంటిలిజెన్సీ ఉంది ఎస్బి ఉంది నీకు దమ్ముంటే ప్రూఫ్ చేయగలుగుతాను అడ్డుకొని మాటలు మాట్లాడడం కాదు మాటలు మాట్లాడే ముందు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి అధికారం ఉంది కదా అని చెప్పేసి ఊరుకోవడానికి ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా చేతులకు గాజులు వేసుకొని కూర్చొని మాటలు మాట్లాడితే ఏ చెప్పండి ఇవాళ ప్రతిపక్షంలో ఉండి ప్రశ్నించే అటువంటి బాధ్యత మాకు అప్పుడెప్పుడం వల్ల ఈ ప్రభుత్వాన్ని వెంటాడుతా ఉన్నాం ప్రశ్నిస్తా ఉన్నావ్ వేటాడుతున్నటువంటి ధైర్యం లేక దమ్ము లేక ఆదాని దగ్గర తీసుకున్నటువంటి 100 కోట్ల రూపాయలు రిటర్న్ ఇచ్చింది వాస్తవం కదా అట్లాగే లాగుచెర్లలో తండాలు ఉన్నటువంటి అమాయకమైనటువంటి గిరిజనుల భూమిని లాక్కున్నటువంటి ప్రయత్నం చేయలేదని దాన్ని మళ్ళీ మేము ప్రశ్నించడం ద్వారా దాని మళ్ళీ రద్దు చేసుకొని వెనక్కి మీకున్నది వాస్తవం కాదా అట్లాగే అడ్డగోలు మాటలు ఎందుకు మాట్లాడాను అడుగులు మాటలు మాట్లాడి జైల్లో పెడతావ్.వాస్తవంగా మేమే గనుక పని చేసి ఉంటే వెంటనే నువ్వు జైలుకు పంపి మమ్మల్ని తప్పు చేసిన వాళ్ళని అసలు వ్యవస్థ నీ దగ్గరనే ఉంది కదా నీ వ్యవస్థ ఫెయిల్ అయింది నువ్వు ఫెయిల్ అయినవ్ కాలం గడవడం కోసం ఏదీ లేదు ఇప్పటివరకు శూన్యం లో జీవో తీసుకునే అంతవరకే నీకు దిక్కులేదు మొక్కు లేదు పోయినసారి.. ఇవాళ ఏదో బంగారం చేస్తే రాజు సాగర్ క్యాన్సిల్ చేస్తే ఈ రెండిటిని కలిపి సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పేరుతోనే సీతారామ ప్రాజెక్టు పేరుతో సీతమ్మ సాగాను బ్రహ్మాండంగా నిర్మాణం చేసుకుంటే దానిమీద ఇంకో బ్రిడ్జి వస్తోంది ఇవాళ అద్భుతమైనటువంటి లైఫ్ ఉండేది మన ఊరికి అద్భుతంగా అభివృద్ధి చెందే అటువంటి అవకాశం ఉంటే నోట్లో మన్ను పోసి మణుగూరు ప్రజల్ని మోసం చేసి ఇవాళ నువ్వు మాట్లాడతా ఉన్నవా? మళ్ళీ ఇక్కడ 100 కోట్ల రూపాయలు తీసుకొస్తే కేసీఆర్ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి వెనుకబాటు తనాన్ని ఇంకా గ్రామాలకు రహదారి లేనటువంటి పరిస్థితుల్ని ఇంకా మంచినీళ్లు రానటువంటి మణుగూరు పట్టణ ఆలోచించి 100 కోట్ల రూపాయలు ఇస్తే ఆ 100 కోట్ల రూపాయలు రద్దు చేస్తే ప్రభుత్వ విధానం అని చెప్తావు నువ్వు నీ ప్రభుత్వ విధాన ఓన్లీ పినపాక వచ్చినటువంటి పనులను రద్దు చేయటమే నీ ప్రభుత్వం నిధులు క్యాన్సిల్ చేస్తే ఆ గ్రామస్తులు విధానం. చేతగాని తత్వము ప్రభుత్వ పాలన మీద అవగాహన లేనటువంటి వాడివి నువ్వు ఆరిస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నా తెలంగాణ ప్రజల కోసం నేను వెనుకబడిన వర్గాల కోసం చూస్తే కదా ఏది నీకు ధైర్యం ఉంటే పట్టకరా పట్టుకొచ్చిన మీ రేపు నీకు ధైర్యం ఉంటే నీకు దమ్ముంటే ముఖ్యమంత్రి దగ్గరకు పోయి తీసుకొచ్చి మూడు కోట్ల రూపాయలు తీసుకొచ్చారు నువ్వు చేసింది ఏముందో అసలు ఇక్కడ ఏముంది నువ్వు చేసింది ప్రజలేదో మార్పు మార్పు మార్పు అనుకున్నారు ఏదో వస్తది అనుకున్నారు ఎప్పుడు వస్తాయి కాంగ్రెస్ మళ్లీ రేపు జరిగే అటువంటి 29 జరిగే ఎన్నికలలో ఈ ఉమ్మడి కామన్ జిల్లాలో ఉన్నటువంటి 10 సీట్లు తిరిగి ఎట్లయితరంటే మామూలు దెబ్బకాదిక ప్రజలు కొడితే చంపబడింది. అరె పిల్లలు 46 మంది పిల్లలు చనిపోయారండి స్కూల్లో దేశ చరిత్రలో ఎక్కడ చనిపోలేదు వెనకబడినటువంటి ఎస్సీ ఎస్టీ బిడ్డలు చనిపోతా ఉంటే కలుషిత ఉంటే నీ మంత్రులు ఏడ పండుకున్నారు మీరు పండుకున్నారు కనీసం ఒక హాస్టల్కి చూసినటువంటి దిక్కులేదు దానిమీద మీరందరూ మాట్లాడతా ఉన్నారు తప్ప లేకపోతే మంది పిల్లలు చనిపోయారు ఈరోజు రాష్ట్రంలో దేశంలో ఎక్కడ చనిపోలేదు ఇంతమంది పిల్లలు ఇంతమంది అనారోగ్యానికి గురై పోతే కనీసం పరామర్శించడానికి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పడానికి మేము ప్రతిపక్ష పార్టీలో సిగ్గుపడాలి ప్రభుత్వం అడ్డగోలు మాటలు మాట్లాడితే ఊరుకునేటువంటి ప్రసక్తే లేదు అని చెప్పేసి ఈ సందర్భంగా హెచ్చరిస్తామని భవిష్యత్తు రేపు ఇంకొక నాలుగు నెలలు పోనీ ఆరు నెలలు పోతే ముందో పది జీవులు ఉండాలి పోలీసులకు పది జీవులు ఉండాలి ప్రశ్నించడం మేం ప్రశ్నించడం ప్రజల్ని సిద్ధం చేస్తావున్న చైతన్యం చేస్తా ఉన్నవ్ ఎక్కడికైనా ప్రశ్నించడానికి మిమ్మల్ని మీ ప్రభుత్వాన్ని పరిస్థితి స్వయాన ముఖ్యమంత్రి నియోజకవర్గం పాప అధికారులు బలైపోయారు. మరి రేవంత్ రెడ్డి మాట్లాడితే చల్తాది కదా అనుకుంటే నిన్న రేవంత్ రెడ్డి రేవతి రెడ్డి ని ప్రజలు బొంద పెడతారు కచ్చితంగా రేపు వచ్చేటువంటి ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, కుర్రి నాగేశ్వరరావు మండల కన్వీనర్, బొల్లి శెట్టి నవీన్, కుంట లక్ష్మణ్, నూకారపు రమేష్ ముద్దొంగల కృష్ణ యాదగిరి గౌడ్ మాజీ సర్పంచ్ ఎన్నిక ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటికీ ఏడాది గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రి కరువు ..

## - గురుకుల విద్యార్థులకు ఓటు హక్కు లేదు కాబట్టి వాళ్ళను గాలికి వదిలేశారు...
## - గురుకులాల్లో ఇప్పటికే 40 మంది ప్రాణాలు తీసింది ఈ ప్రభుత్వం..
## - పిల్లలకు మంచి బువ్వ పెట్టండి అని అడుగుతే కేసులు పెడతారా ఇదెక్కడి ప్రభుత్వం..
## - విద్యార్థులకు అండగా బిఆర్ఎస్ వి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎన్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు గుట్ట మల్లారం వద్ద ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల హాస్టల్ ని సందర్శించిన బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎన్ రాజు మరియు విద్యార్థి విభాగం నాయకులు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్వి పిలుపుమేరకు హాస్టల్ బాట పట్టిన విద్యార్థి నాయకులు ఈరోజు గురుకుల హాస్టల్ ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న వసతులను సౌకర్యాలను అడిగి తెలుసుకుని మెనూ ప్రకారం ఫుడ్ ఉందా లేదా అని సందర్శించి నిత్యవసర సరుకులను కూరగాయలను తనిఖీ చేసి విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే వరకు విద్యార్థి విభాగం నుండి విద్యార్థులు అండగా నిలిచి పోరాడుదాం అని తెలియజేశారు ఇప్పటికే రాష్ట్రంలో కేవలం నాణ్యత ఫుడ్ పెట్టకపోవడం వలన పిల్లలు మరణించారని మరి ఏ విద్యార్థిని కూడా ఇబ్బంది పడే విధంగా ఈ ప్రభుత్వం చూసిన విద్యార్థులు ఇబ్బంది పెట్టిన ప్రజా పోరాటం చేసిన విద్యార్థుల పక్షాన నిలుచుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజలను విద్యార్థులను నయవంచన చేస్తుందని పిల్లలకు కడుపునిండా కమ్మటి భోజనం పెట్టమంటే మాపై కేసులు పెడుతూ బుడగ చెల్లె రాజకీయం చేస్తున్నారని నేటికీ ఏడాది గడుస్తున్న విద్యాశాఖ మంత్రిని కూడా ఏర్పాటు చేయలేకపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గురుకుల బాట



ఇన్చార్జ్ బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎన్.రాజు ప్రజాపతి, జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వి, బిఆర్ఎస్ వి పినపాక అధ్యక్షుడు రాహుల్ గౌడ్, పుష్పలత, అఖిల మహర్షి, వినయ్ గౌడ్, సురేందర్ రెడ్డి, జగదీష్, శేఖర్ తదితరులు. పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకి బాటలు వెయ్యాలి

## - రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్

భద్రాచలం డిసెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను సాధించే విధంగాబాటలు వెయ్యాలి అని అన్నారు.మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అశ్వాపురం మండలం గొందిగూడెంగిరిజన సంక్షేమ బాలురపాఠశాల, వసతి గృహం,మణుగూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు అశోక్ నగర్ ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టిన వసతి సదుపాయాలు, స్టోర్ రూమ్,మరుగుదొడ్లు,ల్యాబ్లు,వంటశాలలు మరియు స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. గొందిగూడెం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల లో మరుగుదొడ్లలో ట్యాప్ లు లీకేజీ ను గుర్తించిరిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు.వంటశాలలో మధ్యాహ్న భోజన పథకం మరియు వసతి గృహంలో విద్యార్థులకు ఒకే చోట వేరువేరు పదార్థాలు వండటం గమనించిన ఆయన ఒకే చోట విద్యార్థులకు వేరువేరు పదార్థాలు వడ్డించడం సరికాదని అందరికీ ఒకే రకమైన భోజనం అందించాలనిఆదేశించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంటశాలలో యంత్ర పరికరాలు పనిచేయకపోవడం, కట్టెల పొయ్యి మీదవండటం ఆయన గుర్తించి వెంటనే వంట పరికరాలని రిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు.మణుగూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో వంటశాల మరియు తరగతి గదులను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎనిమిదో తరగతి తెలుగు మీడియం గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. కొంతమంది విద్యార్థులు కలెక్టర్, ఇంజనీర్ మరియు డాక్టర్ అవుతామనిఅన్నారు. ఇంజనీర్ డాక్టర్ చదవాలంటే తెలుగు మీడియం ఎందుకు ఎంచుకున్నారు అని ఆయన విద్యార్థులను అడిగారు. ఉన్నత చదువులు చదవాలంటే ఇంగ్లీష్ మీడియం మరియు ఇంగ్లీష్ లో పట్టు సాధించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన అవగాహన కల్పించి వారి లక్ష్య సాధనకు బాటలు వేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మీటింగ్ నిర్వహించి పాఠశాలలో బైలింగ్ వెల్ విధానం, పాఠశాలల్లో సెమిస్టర్ పరీక్ష విధానం మరియు విద్యార్థుల్లో చదవడం మరియు వ్రాయడంలో నైపుణ్యం సాధించుటకు తీసుకోవలసిన చర్యలపై అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు అనారోగ్యం పాలు అవ్వడాన్ని తెలంగాణ విద్యా కమిషన్ సీరియస్ గా తీసుకుందని,అదేవిధంగా రాష్ట్రంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడం లో భాగంగానే రాష్ట్రంలో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించుటకు గాను నూతన విద్యా విధానం అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అందరి అభిప్రాయాలు సేకరిస్తున్నామని, ఇది విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏదో ఒక నిర్ణయం తీసుకోకుండా ప్రపంచవ్యాప్తంగా,



ప్రవేట్ పాఠశాలల్లో,కార్పొరేట్ విద్యాసంస్థల అనుసరిస్తున్న విధానాన్ని పరిగణలోనికి తీసుకొని దీని ద్వారా రానున్న రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్కలక్ష్యం అని అన్నారు. ఈ తనిఖీలలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దాసరి అనసూయ, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి లెనినా, కేజీవీపీ అధికారిని అన్నామలై మరియు ఎంఈఓ స్వర్ణ జ్యోతి, హెడ్మాస్టర్ జి.నాగశ్రీ, ఉపాధ్యాయులు మరియువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ని సన్మానించిన

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాచలం డిసెంబర్ 3 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి గెస్ట్ హౌస్ లో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు సభకుమొట్టమొదటిసారిగా పినపాక నియోజకవర్గనికి విచ్చేసిన తెలంగాణ డైరీ కార్పొరేషన్ చైర్మన్ ప్రజా పాలన సంబరాల పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి,ని శాలువాతో సత్కరించి భద్రాచలం శ్రీరామ చంద్ర స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు,పాయం వెంకటేశ్వర్లు,ఈ యొక్క కార్యక్రమానికి భూకంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాడు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలన విజయోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు





డిసెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన విజయోత్సవాల లో భాగంగా వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం లోని నల్లబండబోడు గ్రామ ప్రజల చిరకాల కోరికను తీర్చిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్
ఈ సందర్భంగా ఈరోజు అనంతారం గ్రామం నుండి నల్లబండ బోడు వరకు 2 కోట్ల52 లక్షలతో నిర్మించిన బీటి రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మండల పరిధిలోని పవిసిగుట్ట తండా నుండి మాచినేని పేట తండా వరకు బీటి రోడ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేసిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ తరాల నాటి జులురుపాడు పోలెమేరా రోడ్డు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరిగింది మిగిలి ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు వరకు అభివృద్ధి చేయడం జరుగుతుంది అన్నారు జూలూరుపాడు మండల పరిధిలోని పడమటి నర్సాపురం గ్రామం నందు గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి పిల్లల కోసం తయారు చేసిన భోజనాన్ని నాణ్యతను పరిశీలించి వంట గదులను తదితర వంట సామాగ్రిని పరిశీలించి వార్డెన్ తో మాట్లాడటం జరిగింది ఈనెల 5వ తారీఖు నుండి ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను ప్రారంభించి పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయుటకు కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది జూలూరుపాడు పరిధిలోని సాయిరాం తండా గ్రామం నందు పది లక్షల సైడ్ డ్రైనేజ్ కు శిలాపలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేసి ప్రారంభించిన నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 03 ( నిజం చెపుతాం ) : – కార్యక్రమంలో పాల్గొన్న పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సామాజిక సేవ రత్న . శేరిలింగంపల్లి మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్,టీం సభ్యులు మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియా కాలనీ నందు వివిధ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ సమాజంలో మీద బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించడం చాలా గొప్ప విషయం యలమంచి కిరణ్ కుమార్ సేవలు చాలా గొప్పవి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని సర్వేజనా సుఖినోభవంతు ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలి సమాజం మనకేమిచ్చిందని కాదు సమాజానికి మనం ఏం చేస్తున్నాం అనేది ముఖ్యం. సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవించాలి అప్పుడే సమాజం బాగుంటుంది అన్నారు బేరి రామచంద్ర యాదవ్ ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ,కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ .బండి రమేష్ ,ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ లు పాల్గొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ, ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పోయిన వేసవి కాలంలో చలి వేంద్రాలు, మజ్జిగ సెంటర్ లు, విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలు ఉచితంగా అందిస్తూ నేడు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించటం గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు.అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న శేరిలింగంపల్లి నియోజాక వర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజక వర్గ ఇన్చార్జి బండి రమేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. సుమారుగా 500 లమంది వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మువ్వా సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డి వీరమల్ల వీరేందర్ గౌడ్,బాలింగ్ యాదగిరి గౌడ్,మన్నేపల్లి సాంబశివరావు, డి ఎస్ ఆర్ కె, శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు రమేష్ యాదవ్ అడ్వకేట్, త్రినాథ్ యాదవ్, సంగారెడ్డి జిల్లా విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు గోకుల్ శివకుమార్ యాదవ్, ప్రసాద్ ,సత్యనారాయణ




,బాబ్జి ,పద్మిని ప్రియదర్శిని,నల్లమల రమేష్, దోర్నాల రవికుమార్ గౌడ్, రాంచందర్, బాలకృష్ణ, బసంత్ శరత్,కృష్ణ,వంశీ,ప్రవీణ్,చారి,రమేష్,జగదీష్,వినోద్,వినయ్,శ్రీకాంత్,వంశీ, సాంబశివరావు, సదానంద్, ప్రణీత్, శివ, చరణ్,కిరణ్,నాగసాయి,సాయినిఖిల్,రాజేష్,రామ్,ప్రవీణ్,రాంబాబు,సత్యం,చిరంజీవి, కొల్లిశ్రీనివాస్,నవీన్,బాలమురళి,శేషు,రవీంద్ర,సత్య తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీఎం ఎస్ కప్పు- 2024 సమావేశం.



బోనకల్, డిసెంబర్ 3 .నిజం చెపుతాం:బోనకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోమంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు, సీఎం ఎస్ కప్–2024 కార్యక్రమములో భాగంగా మండల కమిటీ, గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులతో సన్నాహక సమావేశం నిర్వహించనైనది. సీఎం కప్–2024 కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయిలో డిసెంబర్ 7, 8 తేదీలలో, మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి 12 వరకు క్రీడా పోటీలు నిర్వహించబడును. ఉత్సాహ వంతులైన క్రీడాకారులు ఇట్టి క్రీడల్లో పాల్గొనవలసిందిగా తెలియజేయనైనది. పాల్గొన దలచిన వారు సీఎం కప్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లింక్%ట్ట్రజూం://ఎఎఎబజూ2024.వశ్రీఖఅస్థుఖఝ.ర్రశీజ.ఱఅ%/ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేయనైనది. కమిటీ సభ్యులంతా ఈ కార్యక్రమమును ఉత్సాహంగా నిర్వహించి విజయవంతం చేయవలసినదిగా తెలియజేయనైనది. ఈ కార్యక్రమంలో అన్నిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి. గ్రామపంచాయతీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ లో డిసెంబర్ 11న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



జూబ్లీహిల్స్ డిసెంబర్ 03(నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లోని ఎస్పిఆర్ హిల్స్ గ్రౌండ్లో డిసెంబర్ 11న సాయంత్రం 6 గంటలకు గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు జరుగనున్నాయి ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ఆధ్వర్యం వహిస్తున్నారుఈ సందర్భంగా కార్పొరేటర్ సిఎన్ రెడ్డి జూబ్లీహిల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులతో పోస్టర్లను పంపిణీ చేశారు ఈ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొననున్నారు వేలాది మంది క్రైస్తవులు హాజరు అయ్యే ఈ వేడుకల నిర్వహణకు పనులు వేగంగా చేపట్టాలని కార్పొరేటర్ సిఎన్ రెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బాబా ఫసియుద్దీన్‌తో తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు భేటీ అయ్యారు



జూబ్లీహిల్స్ డిసెంబర్ 03(నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ తెలంగాణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ క్రీడలు యువజన సేవలు పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తో సమావేశమయ్యారు మంత్రి ఛాంబర్లో ఈ సమావేశం జరిగింది బాబా ఫసియుద్దీన్‌ను మంత్రి ఘనంగా సన్మానించి నగరాభివృద్ధికి సంబంధించిన పలు విషయాలను చర్చించారు ప్రభుత్వం స్థానిక నేతల మధ్య సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఈ సమావేశం కీలక ముందడుగుగా భావించారు పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రిగా జూపల్లి కృష్ణారావు తెలంగాణ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు బాబా ఫసియుద్దీన్‌తో ఆయన సమావేశం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత పెంచుతుందని.

# వికలాంగుల సాధికారత కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



జూబ్లీహిల్స్ డిసెంబర్ 03(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన వికలాంగుల సాధికారత కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాల్గొన్నారు స్టేట్ హోమ్‌లో జరిగిన ఈ కార్యక్రమం వికలాంగులకు సాధికారత కల్పించడం వారికి అవసరమైన సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ వీల్ చైర్లు వాకింగ్ స్టిక్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ వికలాంగులకు సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం పింఛన్ సహా అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తుందని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జాకీయా సుల్తానా డిప్యూటీ ప్రాజెక్ట్ అధికారి వెంకట్ కిషన్‌రావు వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్యారావు యూసఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ విజయ్ ముదిరాజ్, వేణు అంబటి రామకృష్ణ శ్యామ్ రావు ఆంజనేయులు యాదవ్ పవన్ సత్య సంతోష్ ముదిరాజ్ నర్సింగ్ దాస్ మాదాస్ వేణుగోపాల్ శరత్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రహమత్ నగర్ డివిజన్‌లో నీటి సంక్షోభం పరిష్కారానికి కార్పొరేటర్ సిఎన్ రెడ్డి చొరవ



జూబ్లీహిల్స్ డిసెంబర్ 03(నిజం చెపుతాం న్యూస్)రహమత్ నగర్ డివిజన్‌లో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించేందుకు రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి చర్యలు చేపట్టారు సిఎన్ రెడ్డి స్థానిక నాయకులు వాటర్ వర్క్స్ మేనేజర్ సూర్యప్రకాష్‌తో కలిసి డివిజన్‌లోని అమూల్ బేకరీ లైన్ అమర్ పాయింట్ లైన్ ఇతర లైన్లతో పాటు ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు ఈ బృందం సమస్యలను గుర్తించి నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని నిర్వాసితులకు హామీ ఇచ్చారు రహమత్ నగర్ డివిజన్ వాసులకు స్వచ్ఛమైన సరిపడా నీరు అందేలా స్థానిక అధికారులతో కలిసి పని చేస్తానని కార్పొరేటర్ సిఎన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# బస్తి సమస్యలను పరిష్కరిస్తున్న కార్పొరేటర్ నాగేందర్ యాదవ్.




శేరిలింగంపల్లి, డిసెంబర్ 03( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీ పరిసర ప్రాంతలలో డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి మరియు వివిధ విభాగల అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కార మార్గాన్ని అందించేలా పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యంగా రాజీవ్ గృహకల్ప సురభి కాలనీ సరిహద్దులో వర్షాలకు వరద నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు పటిష్టమైన శాశ్వత పరిష్కారం కొరకు ప్రణాళిక సిద్ధం చేయమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డివిజన్ లోని పలు కాలనీలలో, బస్తిల్లో మంచినీటి లోప్రెషర్ మరియు సేవరేజ్ ఓవర్ ఫ్లో సమస్యల తీవ్రత అధికమయ్యిందని వాటి పరిష్కారానికి జలమండలి అధికారులు వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బస్తీలోని చెట్ల కొమ్మలకు కీటకాలు చేరి బస్తీ వాసులకు ఇబ్బందికరంగా మారినందువల్ల అర్బన్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బందితో చెట్ల కొమ్మలు తొలగించాలని కార్పొరేటర్ గారు సూచించారు. డివిజన్ పరిధిలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిపార్ట్మెంట్ ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, హెచ్ ఎం డబ్ల్యూ %ఙ% ఎస్ ఎస్ బి వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, తారానగర్ ఎలక్ట్రికల్ సెక్షన్ సబ్ ఇంజనీర్ వరుణ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సురభి కళాకారుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, కోదండరావు, జయకృష్ణ, భాను, జితేంద్ర, యమున, సుధామాలిని, జై శంకర్, గోపికాంత్, వాణి, దుర్గా ప్రసాద్, జిహెచ్ఎంసి సిబ్బంది మరియు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపేరు మార్పు నోటీసు

జూబ్లీహిల్స్ డిసెంబర్ 03(నిజం చెపుతాం న్యూస్)నేను కృష్ణ బహదూర్ రాయ్ ఇంతకు ముందు కృష్ణ బహదూర్ అని పిలవబడ్డాము దీని ద్వారా పబ్లిక్ నోటీసు ఇస్తున్నాను నా తరపున నా భార్య పిల్లలు రిమోటర్ సమస్య కోసం నేను నా పూర్వపు ఇంటిపేరు కృష్ణ బహదూర్ యొక్క ఉపయోగాన్ని పూర్తిగా త్యజిస్తున్నాను వదులుకుంటున్నాను వదిలివేస్తున్నాను దాని స్థానంలో నేను తేదీ నుండి “రాయ్” ఇంటిపేరుని ఊహించాను నేను నా భార్య పిల్లలు రిమోటర్ సమస్య ఇకపై నా పూర్వపు ఇంటిపేరు కృష్ణ బహదూర్ ద్వారా మాత్రమే కాకుండా “రాయ్” అనే నా ఇంటిపేరుతో పిలవబడవచ్చు, తెలుసుకోవచ్చు గుర్తించబడవచ్చు కొత్త పేరు: కృష్ణ బహదూర్ రాయ్ గమనిక: ఈ నోటీసు చట్టం ప్రకారం ప్రచురించబడింది మరియు ఇంటిపేరు మార్పు గురించి ప్రజలకు తెలియజేయడానికి ఉద్దేశించబడింది.


భారతీయ గైర న్యాయిక
पचास रुपये रु.50 FIFTY RUPEES Rs.50
INDIA NON JUDICIAL
TELANGANA
U 578986

ANNEXURE

FORM OF THE DEED FOR CHANGE OF NAME

By this Deed, I, the undersigned KRISHNA BAHADUR RAI (New Name) of etc., now lately called KRISHNA BAHADUR (Old Name) employed as ARSI NO.587 (Designation of the post held at the time by the Government Servant concerned) at 1st BN TGSP YOUSUFGUDA POLICE LINES (Place where employed in the Department).

1. For and on behalf of myself and my wife and children and remoter issue wholly renounce, relinquish and abandon the use of my former Surname of NIL (only) and in place thereof do assume from the date hereof the Surname of RAI and so that I and my wife and children and remoter issue may here after be called known and distinguished not by my former surname of NIL (only) but by my assumed Surname of RAI.

Contd...2

# పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిలో చేసి చూపుతున్నాం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## - సమిష్టి కృషి ఫలితమే ప్రజా పాలన విజయోత్సవాలు...

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 3 గత పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి ఏడాదిలో చేసి చూపిస్తున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ప్రజా పాలన ఏడాది ఉత్సవాల సందర్భంగా స్థానిక మున్సిపాలిటీలో అనేక సామాజిక కార్యక్రమాలను ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య శిబిరం, అదేవిధంగా వారితో కలిసి సహపంక్తి భోజనం, మహిళా గ్రూపులకు రుణాలు తదితర సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే శంకర్ చేతులమీదుగా చేపట్టారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య, హెల్త్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో రాష్ట్రంలో షాద్ నగర్ వచ్చిన అభివృద్ధి మార్పును ప్రజలు గమనించాలని, పదేళ్లలుగా చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని తెలిపారు. ఏడాది కాలంలో ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహం, అధికారుల సమిష్టి సహకారంతో జరిగిందని ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు అనంతరం మహిళా సంఘాలకు మంజూరైన చె

# అంబర్ పేట డివిజన్ లో 50 లక్షల నిధుల




అంబర్పేట్: డిసెంబర్03( నిజం చెపుతాం ) ఈ రోజు అంబర్ పేట ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ అంబర్ పెట్ డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి, సుమారుగా 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు నూతన పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్ పెట్ డివిజన్ పరిధిలోని మున్సిపల్ గ్రౌండ్ స్విమ్మింగ్ పూల్ దగ్గర నుండి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు వర్షాలు పడ్డ సమయంలో భారీగా నీరు నిలిచిపోతుండడంతో అటువంటి వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు నూతన పైప్లైన్ వేయడం జరుగుతుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో ఏఈ శ్రీగంద్, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, అంబర్ పెట్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న అంబర్పేట్ ఎమ్మెల్యే అంబర్పేట్ కార్పొరేటర్



అంబర్పేట్: డిసెంబర్03( నిజం చెపుతాం ) అంబర్పేట్ మున్సిపల్ గ్రౌండ్లో నిర్వహించిన దివ్యాంగుల సాధికారిక కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లిఅంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ అన్నఈ సందర్భంగా ఎమ్మెల్యే లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ మరియు కార్పొరేటర్లు అమృత ,కన్నె ఉమ రమేష్ యాదవ్ , మహాలక్ష్మి , మరియు అధికారులు డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ దివాకర్ ,అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి రజిత గారితో కలిసి దివ్యాంగులకు 15 వీల్ చైర్స్, 30 ట్రై సైకిల్స్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు వీల్ చైర్స్ ట్రై సైకిల్స్ ఇవ్వడం మంచిదే కానీ వారికి ఎంతో ఉపయోగంగా ఉండే బ్యాటరీ వెహికల్స్ ఇస్తే బాగుంటుందని కమిషనర్ గారు మరియు సంబంధిత అధికారులు స్పందించి మరో విడతలో బ్యాటరీ వీల్ చైర్స్ ఇస్తే బాగుంటుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఏ సిబ్బంది,ఆర్పీలు, బిఆర్ఎస్ పార్టీ అంబర్పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్